36699

Reg. No. 1118. త్రిదినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Tuesday, 3-8-43 No. 104

ఇటలీగడ్డపై యుద్ధము అనివార్యం

ముసోలీనీవలె బడాగ్లియో కూడా మిమ్ము మోసగించెను

ఇటలీ ప్రజలకు మిత్రమండలి హెచ్చరిక

లండను, ఆగస్టు 2:—

ఆజ్ఞియర్సు రేడియో ద్వారా మిత్రమండలి, ఇటాలియను ప్రజలకు గట్టిగా ఇట్లు హెచ్చరిక చేసినది. "అన్యాయంగా దౌర్జన్యం ప్రయోగించి ఇతర దేశములవారిని తమ బానిసలగా చేయు దుష్టులను అరికట్టుటే మా ప్రధానలక్ష్యమని అందరికిని తెలియును. ఈ విషయంలో మా పట్టుదల మానము, ఇట్టి దుష్టులు దుష్కృత్యపరులు బేషరతుగా సంపూర్ణంగా లొంగిపోవువరకు మేము వదలునది లేదు.

బడాగ్లియో మిమ్మును మోసంచేసెను

ఇటువంటినికృష్టులలో ముసోలీనీ ఒకడు. మీ దేశమును అతడు అధర్మపథమున నడిపించెను. అతను తొలగెనుగదా అతని బదులుగా వచ్చిన బడాగ్లియోయైనను సరియైన త్రోవత్రొక్కునేమో అని అనుకొంటిమి. కాని ఆ ఆశ నిరాశయైనది. మీ దేశము తరఫున మాతో బడాగ్లియో సంధిచేసి కొనునేమో అని ఎదురుచూచితిమి. మా సంధి సూచనలకు అతనివద్దనుంచి జవాబే రాలేదు. ఇక మేము ఆగుటకు వీలులేదు.

ఇటలీలో భీషణయుద్ధం జరుగును

ఇటలీకి ద్వారమువలె నున్న సిసిలీలో యుద్ధము ముగిసి త్వరలో మా సేనలు ఇటలీలోనే అడుగుపెట్టును. ఘోరసమరము సాగించును. బడాగ్లియో ప్రభుత్వముయొక్క నకప్రవర్తన ఫలితంగా మీరు సాటిలేని యుద్ధబాధల ననుభవింపక తప్పదు.

జర్మనీ స్వలాభం

జర్మను ఆక్రమిత యూరోపుప్రాంతాలలోనున్న రెండులక్షల ఇటాలియను సేనను జర్మనులు అచ్చటనే నిర్బంధించియుంచిరి. ఇటలీ ఒకవేళ మిత్రమండలిపక్షమున చేరునేమో అను అనుమానంతో ఈ సేన ఇటలీకి పోకుండ ఇట్టిచర్య జరిపిరి. గ్రీటుద్వీపంలో మీ సేనను వారు కపటోపాయముచే రావించి ఆయుధముల నూడలాగికొని సంపూర్ణంగా నిరాయుధ మొనరించిన సంగతి మీకు తెలిసినదే. ఇతరచోట్లలోను వారిశ్లేషచేయుచున్నారు. వారికి మీపట్ల అనుమానమే గాని స్నేహభావము ఉపకారబుద్ధి అనంతయైనను లేదు. తమదేశంలో యుద్ధంజరిగిన తమదేశము నాశనమగు ననుభయముతో మీ దేశమునకు వచ్చి యుద్ధము సాగింపజూచుచున్నారు. ఇటలీలో ప్రవేశించి అచ్చట మమ్మును ఎదుర్కొనుట వారి సంకల్పము. తమపతనమును నివారించుకొనుటకు ఇది వారి ఆఖరుయెత్తు. మేమును ఇటలీలో ప్రవేశించి వారిని ఎదుర్కొందుము. ఇటలీలో నాలుగు మూలల యుద్ధజ్వాల లంటుకొనును. వెల్లువగా వచ్చు మాసైన్యమును జర్మనీ నిలిపి వేయజాలదు.

యుద్ధఘోరముల అనుభవము మీకు లేకుండ చేయవలెనను దాక్షిణ్యభావంతో మాతో రాజీపడవలసినదని మీ ప్రభుత్వమునకు హితబోధచేసి చూచితిమి. దానిని ఆచరణలో పెట్టుటకు వ్యవధి యిచ్చితిమి. లాభం లేకపోయెను. మేము మీకు తెలుపు సందేశములు సదుపదేశములు మీకు అందకుండ మీప్రభుత్వము అడ్డుపెట్టెను. ఇక మేము చేయగల దేమియు లేదు. ఇటలీలో అడుగుపెట్టి జర్మనులతో యుద్ధము సాగించుటే మా కర్తవ్యము."

ఇటాలియను ప్రజలభయము

లండను, ఆగస్టు 2:—

ఇటలీపై విమానదాడులు తిరిగి జరుగునని మిత్రమండలిచేసిన హెచ్చరికకు భయపడి మైలాను మొదలను నగరములను ఇటాలియను పౌరులు వదలిపెట్టి వెడలిపోవుచున్నారు. అధికారులువారిని తీసికొనిపోవుటకు ప్రత్యేకంగా కొన్ని రైళ్లు వేసిరి.

ఫాసిస్టుబలం అంతరించినది

రోమా నగరంలో ఫాసిస్టులు తిండిలేక చివరకు లొంగిపోయిరి.

రోమానగరంలో విమానదాడివల్ల కొళాయి గొట్టాలు చెడిపోవుటవల్ల ప్రజలు ఊటలదగ్గరకుపోయి నీరుతెచ్చుకొనవలసి వచ్చుచున్నది.

క్రీటువాసులకు బ్రిటిషుసేనాని హితవు

లండను, ఆగస్టు 2:—

మధ్యప్రాచ్య మిత్ర సర్వసేనాని గ్రీసు సమీపమున గల క్రీటు ద్వీపంలోని గ్రీకులకు ఒకసందేశము పంపెను. "మేము క్రీటుపై దండెత్తునపుడు మీకు ముందుగా తెలియబరతుము. మీరు చేయవలసిన కార్యకలాపము యావత్తు అప్పుడు వివరముగా నెరిగింపగలము. అంతేవరకు మీరు ఓపికపట్టి యుండవలెను. తొందరపడి తిరుగుబాటుచేసి జర్మనులవల్ల యాతన లనుభవించవద్దు. మీ ద్వీపంలో ఇటాలియనులు జర్మనుల నెదిరించుచో మీరు వారించవద్దు. మీ ముఖ్య శత్రువులు జర్మనులేగాని ఇటాలియనులు కారన్న సూత్రముపై మీచర్య లాధారపడియుండవలెను." అని ఆ సందేశములో కలదు.

బెర్లినులో విమానదాడుల బయము

అవసరంలేనివారిని పంపివేస్తున్నారు

స్టాకుహోం, ఆగస్టు 2:—

జర్మనీలో ఏనగరముపైననైనను దాడి జరుపునపుడు ప్రతిసారి మిత్రవైమానికులు కనీసం రెండువేలటన్నుల బాంబులను పడవేయుచున్నారు. మిత్రవైమానికులదృష్టి జర్మని ముఖ్యపట్టణము బర్లినుపై తిరుగవచ్చునుఅనియు అట్టి తీవ్రతరమగు దాడులకు బర్లిను గురికావచ్చును అనియు జర్మనుఅధికారులకు ప్రజలకుకూడ భయముపుట్టినది.

గోబెల్సు ఉత్తర్వు

జర్మను ప్రచారమంత్రియగు బర్లిను ప్రదేశమున కధికారియగు గోబెల్సుగారు బర్లినునుండి బడిపిల్లలను అనవసరమగు ప్రజాసమూహమును వెడలిపోవలసినదిగా ఉత్తర్వు గావించిరి.

బర్లినులో ఉండితీరవలసినవారి రక్షణనిమిత్తం విమానదాడిరక్షణాశ్రయముల నిర్మాణమునకు గాను పౌరులదగ్గరనున్న టింబరుకొయ్యను యావత్తు ప్రభుత్వాధికారులు వశపరచుకొనిరి.

హిట్లరుతో జపాను రాయబారి సంభాషణ

ఐరోపా యుద్ధ భవిష్యత్తునుగురించి

లండను, ఆగస్టు 3:—

"జర్మనీలో జపాను రాయబారియగు ఒషీమాగారు జర్మను సైనిక కేంద్రస్థానమునకుపోయి హిట్లరును రిబ్బెన్‌ట్రాపును సందర్శించిరి. యూరోపు యుద్ధభవిష్యత్తును గురించియు, మిత్రమండలి యెత్తులను ఎదుర్కొనుటకు జర్మనీ యేయు యెదురెత్తులను గురించియు రెండుగంటలసేపు సంభాషణ జరిగెను." అని జపాను రేడియో నేడు తెలియజేసెను.

సోఫియాలో విమానదాడి హెచ్చరిక

లండను, ఆగస్టు 1:—

బల్గేరియా ముఖ్యపట్టణమగు సోఫియాలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు విమానదాడి హెచ్చరికప్రయోగి సాయంత్రం 4-30 గంటలవరకు యుండెనని హంగరీ రేడియో తెలిపెను. సుమారు వంద మిత్ర బాంబరు విమానాలు బల్గేరియా ప్రాంతం మీద ఎగిరెననియు కాని అవి సోఫియాపైన వెళ్లలేదనియు రేడియో చెప్పెను. యుద్ధం ప్రారంభమైన తరువాత సోఫియాలో పగటివేళ విమానదాడి హెచ్చరిక గావింపబడుట యిదియే మొదటిపర్యాయం.

సార్డినియా కార్సికాలకు జర్మను సేనలు

జర్మను సైనికులను కొనిపోవు విమానములను కొన్నిటిని ఎల్బాదీవిపైన మిత్రవైమానికులుకూల్చిరి. ఎల్బామీదుగా జర్మను విమానాలు సేనను సిసిలీకి పడమరనున్న పెద్దదీవములగు సార్డీనియా కార్సికాలకు విరివిగా జేరవేయుచున్నట్లు దీనినిబట్టి అర్థమగు చున్నది.

నాస్ జైఫానో అమెరికనుల స్వాధీనమైనది

కెటానియాకుదక్షిణంగా బ్రిటిషుసైనికులవిజృంభణ

మెసినా హార్బరు పై బాంబులు

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 2:—

అమెరికనుసేన సాన్‌స్టిఫానో నగరమును ఆక్రమించెనని నేడు అధికారికత్వా ప్రకటింపబడెను.

అమెరికనుసేన మిస్ట్రెట్టాఅను పట్టణమునుకూడా వశపరచుకొనెను.

మెస్సీనావైపుకు మిత్రసేనలు దండెత్తిపోవుచున్నవి.

10 వేలమంది ఖైదీలు

మిస్ట్రెట్టావద్ద 10 వేలమంది శత్రుసైనికులు పట్టుకొబడిరి. వారిలో సగంమంది కంటె హెచ్చుగా జర్మనులై యున్నారు.

మెస్ట్రెటులలో భీకరంగా పోరాటం జరుగుచున్నది. మిత్రసేనలు మెస్సీనావైపుకు దండయాత్ర సాగించుచున్నవి. యుద్ధం అంతకంతకు తీవ్రమగుచున్నది.

మెస్సీనాకేవుపై మిత్రవిమానాలు బాంబులు వేసెను.

60 మైళ్ల యుద్ధరంగంలో తీవ్రయుద్ధం

జర్మను న్యూసు ఏజన్సీ నేటి సాయంకాలం యీ క్రింది రీతిగా ప్రకటించెను.

రెగాల్బుటోకు తూర్పుగాను పడమరగాను అమెరికను సేనయున్నూ కెనడా సేనయున్నూ తీవ్రంగా ఫిరంగులను కాల్చి నందుకు దండెత్తివచ్చుచున్నది.

కెటానియాకు దక్షిణంగాఉన్న ప్రాంతం మొదలుకొని సిసిలీ ఉత్తర కోస్తావరకు విస్తరించిన 60 మైళ్ల యుద్ధరంగంలో మధ్యస్థంగా రెగాల్బుటో ఉన్నది.

అమెరికనుసేనలు ఆక్రమించిన పట్టణములు

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 2:—

సిసిలీ ఉత్తరభాగంలో అమెరికనుసేనలు 9 పట్టణములను ఆక్రమించెను. ఆ 9 పట్టణములలో (1) కాసిల్‌డిటూసా (పాలెర్మోకు 60 మైళ్లు తూర్పుగాను, సాన్‌స్టిఫానోకు 5 మైళ్లు పడమరగాను ఉన్నది. (2) కాసిల్‌డిలూసీమో (3) మోటా (4) పెట్టినిమో అనుపట్టణములు చేరియున్నవి.

ఎట్నా దుర్గశ్రేణి ఉత్తరపార్శ్వం భేదింపబడెను

ఎట్నా దుర్గశ్రేణిలో జర్మనుసైన్యం నిలుపబడియున్నది. కాని, యీ శత్రుసైనికశ్రేణిలోని ఉత్తరపార్శ్వం అమెరికన సేనచే భేదింపబడెను. సాన్‌స్టిఫానో మొదలుకొని మిస్ట్రెట్టావరకుగల దుర్గములను అమెరికనుసేన వశపరచుకొన్నది.

రెగాల్బుటోవద్ద కెనడాసేన తీవ్రంపోరాడుచు మందుకు చొచ్చుకొనిపోవలెనని ప్రయత్నించుచున్నది.

కాటానియా దక్షిణభాగంలో బ్రిటిషు అష్టమసైన్యం తీవ్రంగా విజృంభించి పోరాడుచున్నది. ఈవిధంగా ఎట్నాదుర్గశ్రేణి అనబడే 60 మైళ్ల యుద్ధరంగంలోను మిత్రిసేనలు దారుణంగా దండయాత్రసాగించెను.

జర్మనుసైనికులు ఆకాశగోడులతో దగి ఎదురుదాడిని సాగించారు. గోరింగు డివిజన్ అనబడు జర్మనుసేన బ్రిటిషు అష్టమసైన్యముచే వెనుకకు తరిమివేయబడెను.

అష్టమసైన్యానికి మాంటుగామెరి సందేశం

మాంటుగామెరిగారు తమ అష్టమసైన్యమును హెచ్చరిస్తూ యీక్రిందిరీతిగా సందేశమును పంపిరి.

మన అమెరికనుమిత్రులు ఒక్కదెబ్బతో ముసోలీనీని అతనిపదవిలోనుండి పడగొట్టిరి. మన మిప్పుడు సిసిలీలోనుంచి జర్మనులను తరిమివేద్దాం. మీరందరూ ధైర్యంగా ముందంజవెయ్యండి. జయ విజయోస్తు.

నేపిల్సుపై విమానదాడి

నేపిల్సురేవుమీదను కాపోడికినో విమానాశ్రయంమీదను నిన్న మిత్రవిమానాలు బాంబులు వేసెను రేవులోని రెండు రవాణా నౌకలకు దెబ్బతగిలెను గ్యాసువర్కు బ్రద్దలైనదిగ్రైలు స్టేషను. పూర్తిగా నాశనమైనది 8 శత్రువిమానాలు పడగొట్టబడెను.

జర్మనులు ఇటాలియనులను నిరస్త్రమొనర్చిరి

లండను, ఆగస్టు 2:—

ఉత్తర ఇటలీలో పోఅను లోయయందలి ఇటాలియను సైనికులను జర్మనులు నిరస్త్రమొనర్చుటకు ప్రయత్నించారని సోమవారంరాత్రి ఆజ్ఞియర్సురేడియో చెప్పెను.

ఫాసిస్టువాయకులపై ప్రజలదౌర్జన్యం

తీవ్రఫాసిస్టువాదులగా నుండిన యిద్దరు ట్యూరిన్ కోటీశ్వరులం బెవిలాక్వా, బెవియాన్ అను వారిని ప్రజలు క్రూరముగా కొట్టి చంపిరని ఇటాలియను సరిహద్దునుండి వార్త అందెను. మాజీ డిక్టేటరు ముసోలీనీ మేనల్లుడు విటో ముసోలీనీకి అల్లరులలో గాయాలు కలిగెను. మిలాను నిర్బంధవాసములనుండి 4000 ఖైదీలు యిండ్లకువెళ్లిపోయిరి.

ఓరెలుకు రెండువైపుల రష్యన్ విజయములు

పురోగమనమార్గం సుగమము అయినది

మాస్కో, ఆగస్టు 2:—

ఓరెలు నగరమునకు ఉత్తరమునను దక్షిణమునను సోవియటు సేనలకు రెండు ముఖ్యమగు విజయములు చేకూరినవి. ఉత్తరమున 21 మైళ్ల దూరమునగల కూమాపట్టణము వారి వశమైనది. ఓరెలువంకకు పురోగమించుచున్నవారికి బలీయమగు ఇచ్చటి జర్మను రక్షణశ్రేణులు ఆటంకముగా నుండెను. ఆ ఆటంకముఇప్పుడుతొలగిపోయినది.

దక్షిణమున కుర్స్కు-ఓరెలు రోడుమార్గమువద్ద ప్లోస్కాయాని రష్యనులు పట్టుకొనిరి. క్రామీపట్టణమును చుట్టుకొని ఓరెలు వంకకు ముందుకుపోవుటకు సిద్ధముగా నున్నారు. ఈ రష్యనుసేన ఓకానది లోయ మీదుగావచ్చెను. క్రామీనుండి జర్మనుసేన వచ్చి సోవియటుసేనయొక్క పార్శ్వభాగముపైన బడునేమో అని కొంతభయముండెను. కాని ఇప్పుడు క్రామీనిదాటి రష్యనులు పైకిపోయి దానికి ఒరెలునుండి సప్లయిలు వచ్చుమార్గమును ఛేదింపజూచుచున్నారు కనుక క్రామీలోని శత్రుసేన సప్లయిలు లేకుండా నిరవశేషమగును.

పైన తెలిపిన సోవియటు విజయములు రెండును ఈ విధంగా ఓరెలునగరంవంకకు వారి పురోగమనమును సుగమమొనరించుచున్నవి. కనుక చాలా ముఖ్యమైనవనటకు సందేహంలేదు.

ఈశాన్యమునను ఆగ్నేయమునను రష్యనుసేన ఓరెలునగరమునకు 10 మైళ్ల దూరంలోగా నున్నది.

ఈ ప్రదేశమున 70 పట్టణములు పల్లెలు జర్మనులు జారవిడుచుకొనిరి. వీటిలో రామిసెనేయా ఒకటి.

యుద్ధరేఖల రంగం

ఓరెలుపై వత్తిడి తగ్గించు సంకల్పంతో జర్మనులు యూక్రేయిలో వారాషిలవ్గ్రాడుకు వైరృతిగా మ్యూస్‌నదీతీరమున ప్రారంభించిన యుద్ధము బాగా తీవ్రతరమైనది రెండు సార్లు జర్మనులు లాగికొన్న ఒక పట్టణమును చివరకు రష్యనులు స్వాధీనపరచుకొని నిలబెట్టుకొనిరి. ఇంకొక పట్టణముపైకి టాంకు విమానబల సహాయము పుష్కలముగాగల మూడు జర్మను పటాలములు ఎత్తి వచ్చెను. కాని రష్యనులు స్థయిర్యముతో ఎదిరించి పోరుచున్నారు. ఇక్కడ జర్మనులు ఎంత పాటుపడినను, విమాన బలాధిక్యతను సంపాదింపజాలకపోవుచున్నారు. రష్యను విమానబలమే అధికముగా నున్నది. రరి శత్రు విమానములను రష్యనులు కూల్చిరి.

లెనిన్గ్రాడు రంగం

ఉత్తరదిక్కులో లెనిన్గ్రాడుకు తూర్పుగల ఉంగాకు సమీపమున ఉభయులు దూరమునుండి ఫిరంగులు కాల్పుకొనిరి. పెద్దయుద్ధ మేదియు అక్కడ జరుగలేదు.

జర్మనులు యుద్ధములో బైదీలుగా చిక్కిన రష్యను సైనికులకు తల్లక్రిందు చేసిన 'వి' అను ఇంగ్లీషు అక్షరముయొక్క రూపంగా పృష్ఠభాగమున వాతలు వేసినట్లు ఇప్పుడు బయటపడినది.

కొత్త రాజప్రతినిధికి అభినందనాలు

నేటు కౌన్సిలులో కుంజ్రూ, నవ్వుల సూచనలు

చివరకు తీర్మానము ఆమోదింపబడెను

న్యూఢిల్లీ, ఆగస్టు 2:—

నేటిమధ్యాహ్నము స్టేటుకౌన్సిలుసభ ప్రారంభమగుకాగానే, సభలో నిదివరకు సభ్యుడుగానుండి, నూతన రాజప్రతినిధిగా నియమింపబడిన ఫీల్డుమార్షల్ వైకౌంటు వావెలుగారికి అభినందనములు పంపవలెనని అధ్యక్షుడు సర్ మానక్జీ దాదాబాయ్‌గారు సూచించిరి. కొంతచర్చజరిగినమీదట సభవారు సూచన నంగీకరించిరి.

'వావెలుగారు 2½ సంవత్సరములసభలో సభ్యుడుగానుండి అందరికినిప్రేమాస్పదుడయ్యెను. ఆయన గొప్ప సేనాధిపతి, రాజప్రతినిధి ఉద్యోగమునుగూడ అత్యంత సమర్థతతో నిర్వహించునని ఆశించుచున్నాను' అని అధ్యక్షుడు చెప్పెను.

కుంజ్రూ ప్రభృతుల ప్రతిఘటన

అధ్యక్షుడు సూచించినమార్గము తనకు అసాధారణమైనదిగా కనబడుచున్నదనియు, వావెలును అభినందించుచు సభవారు తీర్మానముచేయుచో దానికి వేరు విధముగా అర్థముచేయు వీలుకలదనియు పండిత కుంజ్రూగారు చెప్పిరి.

పి. ఎస్. సప్రూగారు మాట్లాడుచు, వావెలు రాజకీయాభిప్రాయములను గూర్చి తమకేమియు తెలియదనియు, ఆయన మంచి రాజనీతిజ్ఞుడు కావచ్చును లేదా కాకపోవచ్చుననియు, ఈ విషయములో నొక సిద్ధాంతి మిమిడియుండుటచే, ముందుగానే ఆయనకు అభినందనములు పంపవీలులేదనియు, రాజకీయములతోనే తమకు సంబంధము కలదుగాని వ్యక్తులతో నెట్టి సంబంధములేదనియు చెప్పెను

సభయందలి ప్రముఖుడు రాజప్రతినిధిగా నియమింపబడుట కిదియే ప్రథమమగుటచే, సభవారి అభినందనముల కాయన అర్హుడని సభానాయకుడు సర్ మహ్మద్ ఉస్మాన్‌గారు చెప్పిరి.

ముస్లిమ్‌లీగు పార్టీ సభ్యుడగు పాద్షాగారు మాట్లాడుచు వావెలుగారు స్టేట్‌కౌన్సిలులో సమర్థత కనుబరచెననియు, రాజప్రతినిధి ఉద్యోగమును నిర్వహించుటలోగూడ నట్టి సామర్థ్యమే చూపునని తనకు ఆశ కలదనియు చెప్పెను. అధ్యక్షుని సూచనను ఆయన అంగీకరించెను.

సర్ పాత్రోగారు

ఇట్టివిషయమున సభలో భేదాభిప్రాయము చూపుట శోచనీయము. గౌరవనీయులగువారికి అధ్యక్షుడు అభినందనము లందజేసిన సందర్భము లెన్నియో కలవు ప్రతిపాదనకు రాజకీయములతో సెట్టి సంబంధము లేదు. సేనాధిపతి రాజప్రతినిధి ఉద్యోగమున జయప్రదముగా నిర్వహింపజాలడని ఊహించరాదు అని సర్. ఏ. పి. పాత్రోగారు చెప్పిరి.

దలాల్, సర్దార్ భూటాసింగు, నవాబ్ జాదా కుర్షదాలీగారలు ప్రతిపాదనమును సమర్థించిరి.

పండిత కుంజ్రూ

పండిత కుంజ్రూగారిట్లు చెప్పిరి:—

ఇది ముఖ్యమైన విషయము కాదని చెప్పకొందరు ప్రయత్నించిరి. కాని అది నిజము కాదు, సభవారి కేకాభిప్రాయ మున్నప్పుడే యిట్టిచర్య గైకొనవలెను. ముందుగా అధ్యక్షుడు పార్టీనాయకుల అభిప్రాయము కనుగొని యుండినచో బాగుగా నుండెడిది. ఈ విషయమును కేవలము వ్యక్తిపరముగా నాలోచింపరాదు. రాజకీయములను గూడ పరిగణింపవలెను. మాలో కొందరము ఆయన నియామకమునే విమర్శించియుంటిమి. అందరి పక్షమున అభినందనములు పంపుచో అట్టి సభ్యులకు అన్యాయము చేసిన వారగుదురు. రాజకీయముల విషయమై సంతృప్తి కలిగినపుడే యిట్టి సందేశము పంపుటకు మేము అంగీకరింప వీలగును. సందేశముపంపమానవలెనని అధ్యక్షుడు సూచించుచో సభవారంగీకరింతురనుట నిశ్చయము. ఇతరులు జయప్రదముగా నిర్వహింపజాలని పనిని వావెలు జయప్రదముగా నిర్వహించునని హృదయపూర్వకముగా వాంఛించుచున్నాను.

సర్ మహమ్మద్ ఉస్మాన్

ఇప్పుడు ప్రతిపాదనము నుపసంహరించుకొనుచో మార్షల్ వావెలుకు అన్యాయము చేసినవారమగుదుము. ప్రతిపక్షపక్షమువారంగీకరింపనిచో తీర్మానమును వోటుకు పెట్టుట ఉత్తమము. ప్రతిపక్షపక్షమువారు తమపట్టును మానవలెను అని సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు చెప్పిరి.

ఈ విధముగా ప్రతిపాదనము నంగీకరింపజేసినచో ఉస్మాన్‌గారు వావెలుకు సేవ చేసినవారు కారని సప్రూగారనిరి.

రాజప్రతినిధిగా నియమింపబడినందుకు సభవారి సంతోషమును ప్రకటించు సందేశముమాత్ర మంపినచో బాగుండునని సర్ డేవిడ్ దేవదాసుగారు చెప్పిరి.

ప్రతిపాదనలో రాజకీయములవిషయమై తాను ఒక్క మాటయైనను చెప్పియుండలేదనియు శాసనసభలలో 40 సంవత్సరములు అనుభవముకలవాడగుటచే తాము పంపు సందేశములో రాజకీయములను ప్రవేశపెట్టదలచుట లేదనియు అధ్యక్షుడు చెప్పెను.

అందుపై కుంజ్రూగారును, వారి పార్టీ సభ్యులును ప్రతిఘటన మానుకొనిరి కరతాళధ్వనులు చెలరేగుచుండ ప్రతిపాదన ఆమోదింపబడెను.

జనరల్ సర్ క్లాడ్ ఆచిన్‌లెక్‌గారు తిరిగి సభ్యత్వమును స్వీకరింపగా సభ్యులు కరతాళధ్వనులతో ఆయన నాహ్వానించిరి. చిరకాలము ఆచిన్‌లెక్‌గారు సభ్యుడుగా నుండుగాత యని అధ్యక్షుడు కోరెను. సభ రేపటివరకు ఆపుచేయబడెను.

గాంధిమహాత్ముడు ప్రభుత్వానికి అంపినలేఖలు

వివరములు తెలుపవీలులేదు

నేటుకవున్సిలుసభలో ప్రభుత్వకార్యదర్శి సమాధానం

ఢిల్లీ, ఆగస్టు 2:—

నేడు స్టేటుకౌన్సిలుసభలో పి. యస్. సప్రూగారు అడిగిన ప్రశ్నకు హోం సెక్రటరీ యగు కార్నను స్మిత్తుగారిట్లు జవాబు చెప్పిరి:—

గాంధీజీ కొన్ని నియమ నిబంధనలకు లోబడి నిర్బంధితుడై యున్నాడు. ఆ నియమనిబంధనలు పబ్లికుగా జనానికి తెలిసినవే. ఆ నియమనిబంధనలలో ఆయన నిర్బంధితుడై యున్నంతకాలము, ఆయన వ్రాసిన లేఖలయొక్క వైఖరినిగాని ఆ లేఖలలోని విషయములను గాని వెల్లడించుటకు గవర్నమెంటువారు పూనుకొనరు.

పండిత హెచ్. యం. కుంజ్రూగారు:— ఆగస్టు తీర్మానమును గాంధీజీ ఎట్టి మరతులు లేకుండా ఉపసంహరించుకొంటున్నానని గవర్నమెంటుకు వ్రాసినట్లుగా ఒక పదంతి వ్యాపించినది గనుక ఆపదంతి అసత్యమని ఖండిస్తూ గవర్నమెంటువారొక ప్రకటన చేయవలసినదిగా గవర్నమెంటువారిని గాంధీజీ కోరినమాట నిజమేనా ?

కార్నను స్మిత్తుగారు:— గాంధీజీ వ్రాసిన ఉత్తరములు వైఖరిగాని వానిలోని విషయమును గాని గవర్నమెంటువారు వెల్లడింపజాలరు.

గాంధీజీని విడుదల చేయుటకు గవర్నమెంటువారికి సాధ్యంకాదు

సప్రూగారడిగిన మరొకప్రశ్నకు హోం సెక్రటరీ యీ క్రిందిరీతిగా సమాధానమొసంగెను:—

ఏమరతులు ననుసరించి గాంధీజీయున్నూ కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులన్నను విడుదలచేయబడగలరో ఆ మరతు పద్ధతులను గవర్నమెంటువారు యీవరకే తేటతెల్లముగా తెలియజేసియుండిరి. కాని, ఆ మరతులను వారు సెరవేర్చి యుండలేదు.

కాశీ విశ్వవిద్యాలయ భటదళం రద్దు

రాజా యువరాజ దత్తాసింగుగారు అడిగిన ప్రశ్నకుసమాధానంచెప్పుచు ఇండియా సర్వసేనాని యిట్లుచెప్పెను:—

కాశీ విశ్వవిద్యాలయ భటదళం గత జనవరి మాసంలో రద్దుచేయబడెను. ఈ విశ్వవిద్యాలయ శిక్షణదళంలో చేరినవారు 1942 సంవత్సరంలో జరిగిన కాంగ్రెసు అల్లరులయందు పాల్గొనియుండిరి. దేశంలోని శాంతిభద్రతలకు భంగము కలుగజేయవలెనని సంకల్పించినారియెడల యీ విశ్వవిద్యాలయ భటదళంలోని వారికి స్నేహాభిమానములు ఏర్పడినవి.

కరాచీ విశ్వవిద్యాలయ భటదళము కూడా రద్దుచేయబడెను.

పండిత కుంజ్రూగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు యీ భటదళమును తిరిగి ఏర్పాటుచేయు విషయమై ఆలోచన జరుగుచున్నదని సర్వసేనాని చెప్పెను.

530 మందికి కొరడాదెబ్బల శిక్ష

ఢిల్లీ, ఆగస్టు 2:—

సప్రూగారడిగిన ప్రశ్నకు నేటుకౌన్సిలు సభ సర్వసేనానియగు ఆక్లెక్కుగారిట్లు జవాబు చెప్పిరి:—

మొత్తం 580 మందికి కొరడాదెబ్బల శిక్ష విధింపబడెను. కాని వీరిలో 19 మందికి మాత్రమే కొరడాదెబ్బలు కొట్టబడెను. మిగిలినవారందరు వేసు జైత్రంతో దండింపబడిరి.

రాజకీయనిర్బంధితుల సంఖ్యావివరములు

రాజాయువరాజా దత్తాసింగుగారి ప్రశ్నకు సమాధానంగా హోం సెక్రటరీగారిట్లుచెప్పిరి.

గాంధీజీయున్నూ ఇతర కాంగ్రెసు వర్కింగుకమిటీ మెంబర్లున్నూ సహా మొత్తం 11,700 మంది నిర్బంధితులై యున్నట్లుగా జూను 1 తేదినాటికి లెక్క తేలెను.

సప్రూగారడిగిన మరొకప్రశ్నకు సమాధానంగా హోం సెక్రటరీగారిట్లు చెప్పిరి.

చీఫ్‌కమీషనర్లచే పాలింపబడు రాష్ట్రములలో 549 మందియున్నూ, ఇతర రాష్ట్రములలో 23,161 మందియున్నూ స్పెషలు క్రిమినలు కోర్టుల ఆర్డినెన్సు క్రింద శిక్షితులై యున్నారు.

చీఫ్‌కమీషనర్ల రాష్ట్రాలలో నిర్బంధితులై యున్న సెక్యూరిటీఖైదీలతో వారి కుటుంబీకు లేవరైనను మాట్లాడవలెనంటే సందర్శనావకాశములు కొలదిగా కలుగజేయబడుచున్నవి. ఇండియా ప్రభుత్వమువారు అనుసరించే పద్ధతిని రాష్ట్రీయ ప్రభుత్వములు అనుకరించుచున్నవి. మొత్తంమీద ముఖ్య విషయాలలో ఒక్కటే పద్ధతి సర్వత్ర అనుసరింపబడుటకు ప్రయత్నము చేయబడుచున్నది.

నేటుకవున్సిలు రహస్యసమావేశం

యుద్ధపరిస్థితులనుగూర్చి గవర్నమెంటువారొక ప్రకటనచేయవలెనని రాజా యువరాజ దత్తసింగారు నేడు స్టేటుకవున్సిలు సభలో కోరిరి. అందుకు ప్రత్యుత్తరంగా ఇండియా సర్వసేనాని యిట్లుచెప్పెను:—

యుద్ధపరిస్థితులనుగూర్చి చర్చించవలెననే కోరిక సభ్యులలో చాలామందికి కలదు. ఈ సమావేశకాలమందే ఒకనాడు స్టేటుకవున్సిలుసభా రహస్యసమావేశం జరుపబడును. ఆనాడు లాంఛనంగా ఒక తీర్మానం ప్రతిపాదింపబడిన విమ్మట యుద్ధవిషయములను గూర్చి చర్చజరుగుటకు నేను ఏర్పాటు చేస్తాను. ఆనాడు ఆ చర్చసందర్భమున యుద్ధపరిస్థితులనుగూర్చి నేనొక సమగ్రమైన ప్రకటన చేస్తాను. గాని యిప్పుడు అవిషయమై ప్రకటన చేయదలచుకోలేదు.

లూఈఫిషర్ వ్యాసాలు

ఎసెంబ్లీలో హోంమెంబరు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—

భారతదేశం విషయమై లూయీఫిషర్ గారు వ్రాసిన వ్యాసములు, చేసిన ఉపన్యాసములు హానికరములను అసత్యములు నగుటచే తమ ప్రభుత్వంవారిపై ద్వేషము కలిగించున వగుటచేతను, మిత్రమండలివారి అనుకూల సంబంధములకు విఘాతము కలిగించున వగుటచేతను, భారతదేశములో నవి నిషేధింపబడును అని నేడు భారత ఎసెంబ్లీసభలో భూటాగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసగుచు హోం మెంబరు చెప్పెను.

ప్రశ్న: ఈ ఉత్తరువు అమెరికా ప్రజలకు ప్రతికూలాభిప్రాయము కలుగజేసినదను విషయము హోంమెంబరు గమనమునకు తేబడినదా?

జవాబు:—లేదు.

గాంధిగారికి పత్రికలు

గాంధిగారికి ఈ క్రింది పత్రికలు పంపబడుచున్నవని హోంమెంబరు భూటాగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసగుచు చెప్పెను:- బొంబాయి సమాచార్ (గుజరాతీ) బొంబే క్రానికిల్, డాన్ (ముస్లిమ్‌లీగు పత్రిక) గ్రామోద్యోగపత్రిక (ఆంగ్లమాస పత్రిక) హిందూ (మద్రాసు) హిందూస్థాన్ టైమ్సు (ఢిల్లీ) మూవరన్ రివ్యూ (కలకత్తాఆంగ్లమాస పత్రిక), రాష్ట్రభాషాసమాచార (వార్ధాహిందీపత్రిక) సర్వోదయా (వార్ధా హిందీపత్రిక) స్టేట్సుమెన్ (కలకత్తా) తాలిమీసంఘ పత్రిక (వార్ధా హిందీ మాసపత్రిక) టైమ్సు ఆఫ్ ఇండియా (బొంబాయి)

నేటుకౌన్సిలు ఎన్నిక

మదరాసు, ఆగస్టు 2:—

స్టేటుకౌన్సిలులకు మదరాసు మహమ్మదీయేతర నియోజక వర్గమునుండి ఎన్నికకు యీ దినము తేదీలను ప్రభుత్వంవారు నిర్ణయించిరి. నామినేషనులకు ఆఖరు తేదీ ఆగస్టు 12. స్క్రూటినీ ఆగస్టు 17, పోలింగు సెప్టంబరు 30 ఉదయం 11 నుండి సాయంకాలం 5 గం. వరకు. జి. డబ్ల్యు ప్రిట్టీగారు ప్రధాన కార్యదర్శి రిటర్నింగు ఆఫీసరు వోటింగుపేపర్లు పోస్టులో పంపబడును.

ది. బ. కె. గోవిందాచారిగారు నవి పోవుటవలన యీ ఖాళీ యేర్పడినది.

కావలెను

కడపపోస్టు, నరియపురం, సెంట్ జోసెఫ్సు హైయ్యర్ ఎలిమెంటరీ స్కూలులకు, ఒక తెలుగు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు కావలెను. ఫిజికల్ డ్రిల్ నియమంలో పరిచయముగలవారికి అధిక్యమివ్వబడును. కలెస్పాండెంటుకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

ప్రకటనలు

ఇరవాడి ఫ్లోటిల్లా కంపెనీ లిమిటెడ్.

ఇదివరలో డల్లా డాక్ యార్డులోను, రంగూన్ పోండిచేరీలోను పనిచేసిన మేస్త్రీలు, ఫిట్టర్లు, బాయిలర్ మేకర్లు, ప్లేటర్లు, రివెటర్లు తిరిగి మేము రంగూనులో పని ప్రారంభించినప్పుడు అక్కడ పనిలో ప్రవేశింపగోరువారు తమ పేరు, విలాసము లోగడ సర్వీసు మొదలైన వివరాలను మాకు తెలియపర్చుకొనవలెను. ఈ భోగట్టాలు మేము రిజిస్టరు తయారుచేయగలంటకు మాత్రమే కావలసియున్నది. ఇరవాడి ఫ్లోటిల్లా కంపెనీ, లిమిటెడ్., పోస్టుబాక్సు నెం. 14, సిమ్లా.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 16-7-43 తేదీని సా॥ 4 గం॥ లకు యేలూరుజిల్లా రిజిస్ట్రారువారి ఆఫీసు నుంచి గుట్టింబండిమీద భోజనహోటల్‌కు వచ్చేటప్పుడు నా తాలూకు దస్తావేజులు అనగా నాగరాజు కనకరాజుగారు నాకు క్రియపరచిన దస్తావేజున్నూ సదరు క్రియ దస్తావేజుకు వోచరుగా యిచ్చిన ప్రోనోటున్నూ సదరుక్రియదస్తావేజుకు సంబంధించిన కోమా దస్తావేజున్నూ యింకా ఇతర కాగితములున్నూ నాచేతిసంచిలో నుంచి పడిపోయినవి. సదరు పైకాగితములు దొరికినవారెవరయినా నా యీదిగువ అడ్రెస్సుకు అందచేసినయెడల వారిని తగువిధముగా సత్కరించుటకు సిద్ధముగా ఉన్నాను. కావున తెలియపరచగోరెదను.

యర్రగ్రాజు సుబ్బరాజు తండ్రి రామరాజు అనే వెంకట్రామరాజు,
కొణితివాడ, అత్తిలిపోస్టు. 19-7-43.

ఏలం నోటీసు

విజయనగరం యెస్టేటు యిలాకా లక్కవరపుకోట రాజా యీదిగువ నుదహరించిన బంజరుభూములలోని సానుపాక్కు 11-8-43 తేదీని కొత్తవలస బంగళాదగ్గర బహిరంగంగా యేలం చేయబడును. వివరములు తెలియగోరువారు విజయనగరం ఫోర్టులోగాని, లక్కవరపుకోట రాజా ఆఫీసువద్దగాని తెలుసుకోవచ్చును.

గ్రామం పేరు	సర్వే నెంబరు	విస్తీర్ణం ఎ.-శెం.
1. వీరభద్రపురం	348/a/4	40-51
2. దెందేరు	178/a to H	46-24
,,	272	5-42
3. సంతపాలెం	166/B to G	30-05
,,	168/a	2-82
4. సులిపిందాడ	151/a	27-15
5. మంగలిపాలెం	81 a	26-77
6. దీపురువలస	157	409-36 లోను

సుమారు మొ 50-00.

(సం.) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. యస్., ఎస్టేటు కలెక్టరు.

విజయనగరం యెస్టేటు యిలాకా

గజపతినగరం బి-రాజాలోని యీదిగువ నోటీసుకాబడిన గ్రామములలోని బంజర్లు సానుపాక్కు నజరాకాకు 10-8-43 తేదీని గజపతినగరం రాజాఆఫీసులో బహిరంగముగా కేలం చేయబడును.

1. కోడూరు సర్వే 350, 345 నెంబర్లలో షుమారు యె 17-00 మెట్ట.
2. వీరవాగరం సర్వే 118, 161, 162, 174, 175, 176, 178, 194, 198, 199, 200, 233 నెంబర్లలో షుమారు యె 120-00 మెట్ట.
3. మర్రివల్స సర్వే 145/బి నెంబరులో షుమారు యె 120-00 మెట్ట.

కావలసినవారు నోటీసుకు రాజా అమీను గారికిగాని యెస్టేటు కలెక్టరుగారికి గాని వ్రాయవలెను.

(సం) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. యస్., ఎస్టేటు కలెక్టరు.

సవాలేహం, మేహ పొడలకు

పాలసుగంధితైలం

సవాలేహము, మేహ పొడలు, నుచ్చెలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటికి ఖండింపులలో వజ్రాయుధం.
20 తు॥ డబ్బీ రు 1-12-0. వి. పి. రు 0-9-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదపరిశోధకులు, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ శు॥ తృతీయ
1943 సం॥ ఆగస్టు 4 బుధవారం

బు॥ తృ మ 2-59 పుష్ప రా 8-53 వర్జ్యం తె 4-37 ల 6-20 కు.

శు॥ చవితి ఆగస్టు 5 గురువారం

గు॥ ప సా 4-16 ఉ పు రా 10-43 వర్జ్యం లేదు.



ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ శ్రావణ శు॥ ద్వితీయ
మంగళవారము

లిన్‌లిత్‌గో సమర్థన

లిన్‌లిత్‌గో ప్రభు వీ దేశమునకు రాజప్రతినిధిగ వచ్చినపుడు, ఆంగ్ల దేశమును, భారతదేశమును గూడ ఆతనియం దెన్నియో ఆశలు పెట్టుకొనినవి. లిన్‌లిత్‌గో ప్రభు వంతకు పూర్వ మీ దేశమున వ్యవసాయ పరిశ్రమస్థితిని గురించి విచారణ చేయుటకు నియమింపబడిన రాయలు కమిషనున కధ్యక్షుడుగ వచ్చి ఇచటి ప్రజలస్థితిని తెలిసికొనియుండెను. పార్లమెంటు నూతన రాజ్యాంగచట్టమును చర్చించునపుడు, జాయింటు పార్లమెంటరీ కమిటీ కధ్యక్షులుగ పని చేసి, భారత రాజకీయ వ్యవహారముల పూర్తిగ నవగాహన జేసుకొనగల్గెను. అందుచే, వీరి రాజప్రతినిధి పదవియందు భారత రాజ్యాంగము ఉభయదేశములకును సంతృప్తికరముగ సాగిపోవునని, అదివరకున్న విభేదములు తొలగి ఆంగ్ల - భారత సంబంధములు పరిష్కరింపబడునని యు ఆశించిరి. అతడు అధికారమునం దున్న ఏడున్నరవత్సరములలో, ఈ యాశల సఫలపరచుటకెన్నియో అవకాశములులభించెను. అయినను, లిన్‌లిత్‌గో ప్రభువు వాని నన్నిటిని జారవిడచి, తన రాజప్రతినిధి పదవి నుభయదేశములకునుగూడ అశాభంగము గల్గించెననుట అతిశయోక్తి గాదు.

కేంద్రశాసనసభల సంయుక్త సమావేశమునం దుపన్యసించుచు లిన్‌లిత్‌గో ప్రభువుగావించిన సింహావలోకనమునం దీవిషయమును, ఆతడు గూడ అంగీకరింపక తప్పనిదిగాదు. "రాష్ట్రీయ స్వపరిపాలనారాజ్యాంగమును ప్రారంభించి సౌష్ఠవముగను, జయప్రదముగను అమలు జరిపించవలెననియు, పిమ్మట ఫెడరలు రాజ్యాంగమును అమలులో నికి దేవలెననియు మహాదాశయములతో తానీపదవి నంగీకరించి వచ్చితి" నని లిన్‌లిత్‌గో ప్రభువా ప్రసంగమున వెల్లడిచేసెను. వీనిలో రాష్ట్రీయ రాజ్యాంగము సఫలమైనదని అతడు వాదించినను, అది యెంత కల్పితమో భారతీయులకు తెలియనిదిగాదు. ఈ దేశమున ఆయిదు రాష్ట్రముల యందిపుడు, మంత్రివర్గముల తొలగించి గవర్నరులు అధికారవర్గ సహాయముతో పరిపాలించుచున్నారు. మూడు రాష్ట్రముల యందు, గవర్నరులు అల్పసంఖ్యాక పక్షముల సహాయముతో, నిటీవల మంత్రివర్గము లేర్పరచిరి. ఆ రాష్ట్రములలోని కాంగ్రెసు శాసనసభ్యుల నిర్బంధములను ండి వదలినయెడల, నీ మంత్రివర్గములొక్షణమైన నిలచుట సంశయము. సింధు రాష్ట్రమున శాసనసభలో అధికసంఖ్యాకబలముగల జిల్లాబోర్డు గారిని, ప్రధాని పదవినుండి తొలగించుటయందు రాజప్రతినిధి చర్య ప్రజలకు దెలియనిదిగాదు. బెంగాలు నందు గవర్నరు, ప్రజామోదముగల ఫజలుల్ హక్ మంత్రివర్గమును యెటుల తొలగించెనో కొత్తగ ముస్లిం లీగు మంత్రివర్గము యెటు లేర్పరుపబడెనో అందరకు దెలిసినదే. ఇట్టి స్థితిలో దీనిని రాష్ట్రీయస్వపరిపాలనయనియు, అది జయప్రదముగ నిర్వహింపబడుచున్నదనియు, లిన్‌లిత్‌గో ప్రభువు ఆత్మసంతృప్తికొరకు అనుకొనినను, ఇతరు లెవ్వరు నంగీకరింపరు. ఇక లిన్‌లిత్‌గో ప్రభువుద్దేశించిన "ఫెడరలు" రాజ్యాంగము ఆచరణలోనికి రాకయే గ్రంథస్థముగనే అణగిపోయినది. లిన్‌లిత్‌గో ప్రభుని దీర్ఘకాల రాజప్రతినిధిత్వము ఉభయదేశముల కాశాభంగకరమై నిష్ప్రయోజకమై పోయిన దనుట కింతకంటె నిదర్శనమేమి కావలెను.

ఈ పర్యయమునకు బాధ్యతను, లిన్‌లిత్‌గో ప్రభువు నిన్నటి ప్రసంగమును భారతీయులయందలి విభేదముల కంటగట్టుటకు ప్రయత్నించెను. కాని ఈ వాదము కేవలము కల్పితమైన దనియు, అధికారము వదలుకొనుట కిష్టపడని బ్రిటిషు రాజకీయనాయకుల కల్పనయనియు, భారతరాజకీయనాయకులు పదేపదే నిరూపించియున్నారు. ఇంతవరకును, భారతస్వాతంత్ర్యోద్యమమున కాంగ్రెసు మొదలగు సంస్థలతో కలసి రాక, ప్రతిఘటించుచున్నది ఒక్క జిన్నాగారి ముస్లిం లీగు మాత్రమే. బ్రిటిషు అధికారవర్గమే జిన్నాగారియం దిట్టి ప్రాతికూల్యమును, ప్రోత్సహించుచున్నదను విషయము ఎల్ల రెరింగిన రహస్యము. కాంగ్రెసు తన కెట్టి అధికారమును కోరుట లేదు. పరిపాలనాధికారమంతయు ప్రజలదిగనుక, ఆ యధికారమును వారికే యొసగవలెనని కాంగ్రెసు దెలుపుచున్నది. ప్రజాప్రతినిధ్య సూత్రములపై తమ అభిమానమును గురించి ప్రగల్భములపలుకు బ్రిటిషు ప్రభుత్వమున కేమాత్రము సదుద్దేశమున్నను, ఇందు కంగీకరింపవలసినది. అదియు నిష్టము లేనిచో, అధికారమునంతను, ప్రజల తరఫున జిన్నాగారి కప్పగించినను తనకాక్షేపణ లేదనియు, వారితో కాంగ్రెసు హృదయపూర్వకముగ సహకారమొనర్చుననియు గాంధిమహాత్ముడు ప్రకటించియే యుండెను. అప్పటికిని రాజప్రతినిధి కేంద్రమున జాతీయ ప్రభుత్వమును నెలకొల్పుటకు అంగీకరింపలేదు. ఇట్టి స్థితిలో లిన్‌లిత్‌గో ప్రభువింకను, భారత రాజ్యాంగ ప్రతిష్టంభనకు కారణమును, భారత నాయకులపై నెటు లారోపింపగలరు! కేంద్రశాసన సభలయందీ రాజప్రతినిధి గావించిన ఈ తుదప్రసంగమున గూడ రాజ్యాంగప్రతిష్టంభనా పరిష్కారమున కెట్టి సూచనయు గనుపింపకపోవుట శోచనీయము.

డా॥ ఖరేగారి బిల్లు ఆమోదింపబడెను

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—

నేటిదినం భారతశాసనసభలో డా॥ ఖరే గారు ప్రతిపాదించిన బిల్లుపై చర్చ ముగిసి సభవారిచే బిల్లు ఆమోదింపబడెను. పశ్చాలమున చర్య తీసికొనినందులకు అసెంబ్లీ సభ్యులు డా॥ ఖరేగారిని అభినందించిరి.

శ్రీమతి ఆషాదేవిగారి అరెస్టు

బొంబాయి, ఆగస్టు 2:—

సేవాగ్రామంలో నిన్న పోలీసువారు బే. రు. నిబంధనలప్రకారం శ్రీమతి ఆషాదేవి ఆర్యనాయకం గతిగారిని అరెస్టుచేశారు.

నాగపూరులో అరెస్టులు

నాగపూరు, ఆగస్టు 2:—

గత నాలుగురోజులలోను నాగపూరులో బే. రు. చట్టం 129 వ సెక్షనుప్రకారం 30 మందిని అరెస్టుచేశారు. ఈవాళ మరివకనిని ఆ సెక్షనుప్రకారమే అరెస్టుచేశారు.

ద. ఆఫ్రికా సైనికులు

యుద్ధానంతరం ఇండియాలో 6 నెలలు మాత్రమే యుండవచ్చును

సర్ రాజాలీ సవరణకు భారత ఎసెంబ్లీ ఆమోదము

న్యూఢిల్లీ, ఆగస్టు 2:—

డా॥ ఖరేగారి ప్రతీకార శాసన సవరణ బిల్లునందలి క్లాజులు నేడు భారత ఎసెంబ్లీలో చర్చకు వచ్చెను.

ఒక క్లాజుకు సర్ రాజాలీ ప్రతిపాదించిన సవరణను సమర్థించుచు యుద్ధానంతరము భారతదేశముమీదుగా తిరిగి ఇక్షు దక్షిణ ఆఫ్రికా సైనికులను అరుమానములు కంటె యెక్కువకాల ముండనీయరాదనియు, ఇతర దేశ సైనికులను ఒక సంవత్సరము పాటుండనీయరాదనియు దాదాపు డజను మంది కోరిరి.

'బ్రిటనుకు లోబడియున్న దేశముల ప్రజలు బ్రిటిషు ఇండియాలో ప్రవేశించుటకును, ప్రయాణము చేయుటకును, నివసించుటకును ప్రతిబంధకములు కలిగించుచు కేంద్రప్రభుత్వము చేయు ఉత్తరవులు యుద్ధానంతర మొక సంవత్సరమువరకు ఆ దేశ సైన్యములకు వర్తింపరాదు' అను క్లాజుకు సర్ రాజాలీ సవరణ సంబంధించి యుండెను.

ఈ కాలమును ఒక సంవత్సరమునుండి ఆరు నెలలకు తగ్గింపగోరు సవరణను హుస్సేన్ భాయ్ లాల్జీ, కైలాస్ బిహారీలాల్, సర్ యూసిఫ్ ఖాన్, మౌలానా జఫరాలీ, గోవిందదేశ్‌ముఖ్, సర్ విఠల్ నందదార్కరు, సర్ కాజీ జహాంగీరు, ఎన్. ఎమ్. జోషీ, కె. శ్రీనివాసాచారి, మౌల్వీ అబ్దుల్‌గనీగారలు సమర్థించిరి. యూనియను పార్లమెంటువారు పెట్టిన శాసనము చేసినందువల్ల ద. ఆఫ్రికా ప్రజలయెడల నత్యంత నిర్దాక్షిణ్యముగా ప్రవర్తింపభారతీయులు కృతనిశ్చయులై యున్నారని ద. ఆఫ్రికాకు తెలిసివచ్చునట్లు చేయవలెనని వీరందరు నొప్పిరి.

ఐరోపియ గ్రూపు సభ్యుడగు సర్ ఫ్రెడ్రిక్ జేమ్సుగారు సవరణను ప్రతిఘటించిరి.

దేశరక్షణశాఖ సభ్యుని వాగ్దానము

దేశరక్షణ శాఖ సభ్యుడగు సర్ ఫిరోజ్ ఖాన్‌గారు ప్రసంగించుచు కాల పరిమితి చేర్చరుప వలదని కోరెను. యుద్ధానంతరము ఆయుధవిసర్జన గావించు ద. ఆఫ్రికా సైనికులను వెంటనే పంపివేసెదరను వాగ్దానమును సభవా రంగీకరింపవలెనని చెప్పెను. దూర దేశములలో పోరాడు సైనికులు యుద్ధానంతరము అతిత్వరితగతిని స్వదేశము జేర్లగోరుట సహజమనియు, ఐనను రవాణా యిబ్బందులవల్ల కొంత ఆలస్యము కావచ్చుననియు చెప్పెను.

సవరణను డా॥ ఖరే అంగీకరించెను

ఖండాంతర భారతీయశాఖ సభ్యుడగు డా॥ ఖరేగారు సవరణ నంగీకరించిరి. సభవారుగూడ సవరణ నామోదించిరి.

బిల్లు పెన్షెంబరు 1 తేదీన అమలులోనికి రావలెనని దేశముఖ్‌గారు ప్రతిపాదించిన సవరణనుగూడ సభవా రామోదించిరి.

క్లాజులపై చర్చ తేపటివరకు వాయిదా వేయబడెను. (ఆ. ప్రె.)

మధ్యప్రాచ్యంలోని భారతీయసైనికుల అసంతృప్తి

ఇండియా సర్వసేనాని సమాధానం

ఢిల్లీ, ఆగస్టు 2:—

నేడు స్టేటుకౌన్సిలు సభలో పండితి కుంజ్రూగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇండియా సర్వసేనాని యీ క్రిందిరీతిగా సమాధానము చెప్పెను:—

మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయ సైనికులు ఒకసారి ఇండియాకు పోయివచ్చుటకై వారికి సెలవులు యివ్వడంలేదనే కారణంచేత వారిలో అసంతృప్తి కలుగుచున్న దనే విషయం నాకు తెలియదు. గత 3 సం॥ లలోను చాలామంది సెలవు పుచ్చుకొని ఇండియాకు వచ్చిరి. కొత్తపటాలముల నేర్పాటుచేయు సందర్భంలో కొందరు ట్రాన్స్ఫరు చేయబడుటవల్ల ఇండియాకు వెళ్లిరి. మొత్తము 7,000 మంది ఇండియాకు వెళ్లిరి. తిరుగాక, గాయపడిన వారు జబ్బుపడినవారు కొందరు ఇండియాకు తిరిగివచ్చిరి. ఇండియాకు వచ్చుటకై సెలవు లభించక నిర్దిష్టకాలం ఖండాంతర ప్రాంతాలలోనే పనిచేయుచుండినవారు తొలచుమంది ఉంటారు. ఈ విషయమై బ్రిటిషు గవర్నమెంటుకు అవసరమైతే నివేదించెదను. అచటి భారతీయ సైనికుల సందర్భపరిస్థితులను నక్కబురుచు విషయమై మధ్యప్రాచ్యంలోని అధికారులతో యీవిషయము చర్చింపబడుచున్నది. ఈ విషయమై నేను స్వయంగా శ్రద్ధవహించి ఆలోచిస్తున్నాను.

ప్రభుత్వసభ్యుల సెలూన్ ప్రయాణాలు

స్టేట్స్‌మన్ పత్రిక వ్యాఖ్య

స్టేట్స్‌మను పత్రిక 29 వ తేదీన "అనాకానిజము" అను శీర్షికతో యీ దిగువగీతి వ్రాసెను:—

ఇది ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వ దినములు. యుద్ధావసరములను బట్టి అనేక నిర్బంధాలు అవసర మగుచున్నవి. అయినను బ్రిటిషు ఇండియాలో వివిధరీతులగు పురాతన పద్ధతులు అమలుపరచుచున్నవి. ఉదాహరణకు ప్రభుత్వసభ్యులు "సెలూను"లలో ప్రయాణాలు చేస్తున్నారు. వైస్రాయి కార్యవర్గం సభ్యులు సుమారు డజనుమంది, ప్రత్యేకంగా వారికొరకై రిజర్వుచేయబడిన పెద్ద రైల్వే పెట్టెలో ఇండియాఅంతా తిరుగుటకు అధికారం కల్గియున్నారు. బహుశ అందరు సభ్యులు యీ హక్కు నుపయోగించుకోలేకపోకొని పెక్కుమంది ఉపయోగిస్తున్నారు.

ఇండియాలోని రైల్వేలకు యిప్పుడు చాల ఒత్తిడిగానుండి అత్యవసరములను ఆహారపదార్థములు, వస్త్రము, మందులుండు మున్నగునవి సకాలంలో తగినంత సరకు రవాణా చేయుట కష్టంగానుంది. ఇట్టి సమయంలో కార్యవర్గసభ్యుడు ఒకనికి ఒక ప్రత్యేకపు రైలు పెట్టె యివ్వడం అనవసరమగు భోగం కాదని ఎన్ని కారణాలు చెప్పినా నమ్మజాలం. మాకు కొన్ని సందర్భాలు తెలియవచ్చినవి. అందు కొంత అతిశయోక్తి యుండవచ్చు. కాని నిజంగా జరిగియుండకపోవు. అదివరకే పూర్తిగ కట్టవలసినన్ని పెట్టెలు కట్టియున్న మెయిలురైలునకు, అనేకసంఖ్యాకుండా ఒక వైస్రాయిసంఘసభ్యుని రైలు పెట్టె తగిలించవలసియున్నందున, ఇంజను అధికబరువు యీడవలేక రైలు వాపునకు చాల అలస్యంగా చేరినట్ల. వేరొక మెయిలు రైలులో ప్రయాణంచేయుచున్న ప్రముఖ సభ్యుని ప్రత్యేకపు రైలుపెట్టె బండిచివరన కట్టుట యోగ్యంకాదని, మధ్యలో నుంచుట చేతను, అతను మధ్యస్థేషనులలో యెక్కడో దిగినందుటచే, ఆ పెట్టెను విడచుటకు మెయిలు ఆ స్టేషనులో యెంతోసేపు ఉండిపోవలసివచ్చెను.

ఇటువంటి కొలదిరుద్ధపు దుర్వ్యయపు అసందర్భాలు వెంటనే నిలిపివేయాలి. ఇపుడు జరుగుచున్న కేంద్రశాసనసభలో యీ విషయం చర్చింపవచ్చును. కార్యవర్గ సభ్యులు కర్చు తగ్గించుటకును యితరులకు ఆదర్శంగా నుండుటకు సాధారణంగా 1 వ తరగతి పెట్టెలలో ఎందుకు ప్రయాణం చేయకూడదో కారణముకుపడదు. సాధారణపు మనుష్యులప్రక్కన ప్రయాణంచేయుట వీరికి గౌరవహానియగునో! ప్రక్క సీట్లుగాని, పెట్టెలుగాని వీరి పరివారమునకు ప్రత్యేకించ వచ్చును. వైస్రాయి సంఘంలో భారతీయసభ్యులు తరుచుగా తమ స్వస్థలాలకు సెలూనులలో ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రయాణాలు బహుశ ప్రభుత్వ కార్యాలకు కాక స్వంతస్వకార్యాలకై యుండునేమో అని ప్రజలు సహజంగా సందేహపడుచున్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన కేంద్రశాసనసభయందు ఈవిషయం ప్రశ్నింపగా, వైస్రాయిసంఘసభ్యులకు సామాన్యపు ప్రయాణపు భత్యాలు యిచ్చుటకు నిబంధనలు లేవు కనుక, యీ సెలూను ప్రయాణాలు తప్పకుండా ఉన్నాయని సమాధానం చెప్పిరి. కాని నిబంధనలు అసందర్భంగావుంటే వాటిని మార్చవలెను. ఇపుడు సెంటనే యీ మార్పుజరిగినా జరక్కపోయినా, యీ పద్ధతి చిరకాలం కొనసాగునాయని సందేహంగానుంది. ఏమన త్రోత్తవైస్రాయి యుద్ధసమయంలో నిరాడంబరంగా జీవించాలని వాంఛించే మనిషని పేరుబడ్డాడు. అతను చాలా ఘట్టివాడు.

కీ॥ శే॥ డా॥ లిన్‌సెన్‌గారు

విద్యార్థి వేతనాలకై 5 లక్షల డాలర్ల దానం

చుంకింగ్, ఆగస్టు 2:—

చైనా అధ్యక్షుడు డా॥ లిన్‌సెన్‌గారికి చనిపోవునపుడు 31 యేండ్లు దాటెను. గత మేమాసమున వారు పక్షవాతముతో జబ్బుపడి ఆ జబ్బు నయముకాకనే మరణించిరి. డా॥ లిన్‌సెన్‌గారు 1931 సంవత్సరంలో చైనా అధ్యక్షులైరి. బయట దేశాలలోగాని స్వదేశంలోగాని వారు విశేషముగా యితరులకు తెలిసినవారు కారు. కాని కడు సామర్థ్యముతో అనేక సంవత్సరాలు వారు అధ్యక్షపదవిని అక్రమించిరి.

శాస్త్రవిషయాలలో చైనా విద్యార్థులు విదేశాలయం దున్నతవిద్య బడయుటకు అనుకూలురుగాను వారికి ఉపకారవేతనము లిచ్చుటకై 5 లక్షల డాలర్లు వారి మొదటనుండి డా॥ లిన్‌సెన్‌గారు తమ పేరుమీద బాంకులో వ్రాసియున్నారు.

ముఖ్యపట్టణమునకూ చైనాయంతటను విచారసూచకముగా విగోదాలను మానాలని చైనాప్రభుత్వం ఉత్తరవుచేసెను. లిన్‌సెన్‌గారి శవం శవపేటికలో నుంచేసమయమున మూడునిమిషములు ప్రశాంతంగా నుండవలెననికూడా ఉత్తరవుచేయబడెను.

"ఈ వైఖరి నిరుపయోగమైనది"

సమస్యాపరిష్కారమునకు మరల పూనుకొన వలెను

రాజప్రతినిధి ఉపన్యాసంపై డెయిలీ హెరాల్డు విమర్శ

లండను, ఆగస్టు 3:—

నిన్నటిదినం భారతశాసనసభలలో రాజప్రతినిధి యొసగిన ఉపన్యాసముపై డెయిలీ హెరాల్డుపత్రిక ఈ క్రింది సంపాదకీయ వ్యాఖ్య ప్రకటించినది:—

రాజప్రతినిధి అంటే భారతదేశ ప్రజలకు భయము భక్తి ఏర్పడు వలెనను ఉద్దేశంతో, కొన్ని రాజలాంఛనలు ఏర్పరుపబడినవి. లిన్‌లిత్‌గో ప్రభువు ఇంగ్లండు వదలి ఢిల్లీ చేరగనే ఈ ప్రాచీన సాంప్రదాయాన్ని గట్టిగ పట్టుకొని హంగు దర్జాలతో తన ఉద్యోగాన్ని సాగించ ప్రారంభించిరి. భారత నేటిజనం రాజప్రతినిధిపట్ల భయముభక్తి గలవారు ఎంతమంది యున్నారు! భారతదేశానికి ఒకరాజప్రతినిధి ఉండడం కొంతమందికి ఆగ్రహానికి చిరాకుకు కారణంగ వుంది. మరి కొంతమందికి రాజప్రతినిధి అంటే ఏలాటి లక్ష్యము లేదు.

ఈపరిస్థితులలో వేవెలుప్రభువు రాజప్రతినిధి అధికారం స్వీకరింపనున్నారు. ఈ అట్టహాసాల నన్నిమూలకు పెట్టి రాజప్రతినిధియైనను సామాన్య మానవునివలె వారు తమ కార్యములను నిర్వర్తింప పూనుకొని భారత అవస్థంభినను పరిష్కరింప యత్నింపవలెను. ఇట్టిప్రయత్నములకు బ్రిటిషుమంత్రివర్గమువారు అన్నివిధముల తోడ్పడవలెను. క్రిప్సురాయబారాలు భగ్నమైనది మొదలు బ్రిటిషువారిలో భారతసమస్య విషయమై ఒకవిధమగు అలసత్వం వ్యాపించినది. చేసుతగిన పనులన్నిటిని చేసితిమనియు, ఇకమీద సమస్యాపరిష్కారమునకు సూచనలు గావించు బాధ్యత భారతీయులపై యున్నదనియు చెప్పుట బ్రిటిషుమంత్రులకు పరిపాటియైనది. ఈవిధముగ ఆత్మసంతృప్తి గావించుకొనక బ్రిటిషు ప్రభుత్వమువారే మరల సమస్యాపరిష్కారమునకు పూనుకొని భారతనాయకులతో సంభాషణలు ప్రారంభింపవలయును.

బ్రిటిష్ ప్రభుత్వం వైఖరిలో ఇట్టి మార్పు కలుగుననుటకు నిదర్శనము లేవైన యున్నవా అని ప్రశ్నింపవలసియున్నది. నిన్నటిదినం లిన్‌లిత్‌గో ప్రభువుగా రొసగిన ఉపన్యాసం భారతసమస్య విషయమున ప్రభుత్వమువారు అవలంబింపతలచిన విధానాన్ని సూచించనదియైన యిట్టి ఆశకు అవకాశమే లేదు. "ప్రభుత్వమువారికి విషయంలో బాధ్యతలేదు. బాధ్యత అంతా భారతీయులదే! అని ఇంగ్లండులో విసుకువిరామం లేకుండా అమెరికాగారు చెప్పుచున్న మాటలనే నిన్న రాజప్రతినిధిగారు పల్లించిరి. బ్రిటిషుప్రభుత్వం వారావిషయంలో తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చునట్లు ప్రజానాయకులు ఒత్తిడి కలుగజేయవలెనని కోరుచున్నాము.

బ్రిటిష్ యుద్ధమంత్రివర్గ సమావేశం

ఇటలీప్రభుత్వానికి హెచ్చరిక

లండను, ఆగస్టు 2:—

నిన్న పగలంతయు బ్రిటిషు సేనానుల మధ్య సమావేశములు చర్చలుజరిగెను. నిన్న రాత్రి బ్రిటిషు యుద్ధమంత్రివర్గము సమావేశమయ్యెనని డెయిలీ ఎక్స్ప్రెసు వ్రాసెను. "మిత్రమండలి తాను ఈసెక్షోస్లవుగారి ద్వారాఇటలీకి తెలిపినమరతులనుమాత్రము స్వీకరించుకొన వీలుపడదనియు, మిత్రమండలి ఇటలీదగ్గరనుండి జవాబుకన్నుచేసి అని ఎదురుచూచుచున్నవు తీరిపోయినట్లుగా భావించవలెననియు ఇక యుద్ధము భీషణముగా కొనసాగింపబడుననియు ఇటలీ సార్వభౌములను ఎమాన్యుయేల్‌గారిని ప్రధాని బడాగ్లియోగారికిని వెంటనే స్పష్టపరచుటకు బ్రిటిషు యుద్ధమంత్రివర్గము నిశ్చయించెను. అందుకుతగ్గ ఏర్పాటుచేసెను." అని ఆ పత్రిక బయటపెట్టిన వృత్తాంతములో కలదు.

అమెరికా వైఖరి

వాషింగటను, ఆగస్టు 3:—

'అమెరికా సంయుక్తరాష్ట్రములు ఇటలీపట్ల అతిదాక్షిణ్యభావముతో ప్రవర్తించుచుండుటవల్ల బ్రిటనుకు చిరాకుగా నున్నదికాదా అని ఒక పత్రికావిలేఖరి అడుగగా అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగమంత్రి కార్డెల్‌హల్‌గారు పట్లు జవాబుచెప్పిరి. "ఏ దేశంతో యుద్ధంసాగించవలెనుఅనువిషయం సైనికాధికారుల విచక్షణకు వదలిపెట్టవలెనని మిత్రమండలి దేశములన్నియు అంగీకరించి ఆ ప్రకారం నడచుకొనుచున్నవి. మిత్రమండలి దేశములలో ఒకటగు అమెరికా సంయుక్త రాష్ట్రములుగూడ ఆ ప్రకారనే నడవంచుచున్నవి."

రేషనింగు ఆఫీసరు

మదరాసు, ఆగస్టు 3:—

పి. ఎం. జయరాజ ఐ. సి. ఎస్. గారు, ప్రావిన్షియలు రేషనింగు ఆఫీసరుగా ఆగస్టు 16 వ తేదీ నుండి బుష్పిరుగారిస్థానే నియమింపబడిరి.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 3:—

నేడు అందిన మొత్తములు

చెన్నపురి ఆంధ్రమహాసభవారి ద్వారా మద్రాసుపనూళ్లు	1083-14-0
శ్రీ యస్. పరబ్రహ్మశాస్త్రిగారి ద్వారా పెదరబల్లి	100-0-0
శ్రీ యస్. వి. రామబ్రహ్మం, ఆంధ్ర మెటల్ స్టోర్సు, మచిలీపట్టణం.	16-0-0
అనంతపురంజిల్లా మడకశిరపనూళ్లు శ్రీ సి. ఏ. ఆనందకృష్ణమూర్తి గారి ద్వారా	51-0-0
గోపాలకృష్ణన్ తాడేపల్లిగూడెం	26-0-0
లోగడ వసూలైన మొత్తం రు.	751-0-0
మొత్తం రు.	2027-14-0

అనంతపురముజిల్లా పనూళ్లు:

ఆంధ్రమహాసభ క్షామనిధి కోశాధికారి శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ఈ క్రింది వివరములు పంపుతున్నారు.

ఆర్యవైశ్యసంఘము 116 రూపాయలు. డాక్టరు బి. సంజీవరావు 50 రు. గరిమెళ్ల సుబ్బారెడ్డి 50 రు. గొంది సూర్యనారాయణ 25 రు. ఆంధ్రాయిన్సూరెన్సు కంపెనీ యేజంట్లు 25 రు. డాక్టరు కృష్ణమూర్తి 25 రు. యస్. సుబ్బయ్య 25 రు. రూపాయిఫండు 25 రు. విద్యార్థులు 50 రు. మొత్తం 391 రూపాయలు.

* * *

రాయలసీమ క్షామనిధికి ఆంధ్రపత్రికా కార్యాలయమునకు విరాళములనంపువారు మనిఆర్డరులను చెక్కులు డ్రాఫ్టులు మొదలగువానిని ఆంధ్రపత్రికా మేనేజరు పేరిట పంపగోరెదము. సదరు మొత్తములను క్షామనిధి నిమిత్తమని, మనిఆర్డరు కూపనువందుగాని, చెక్కులు డ్రాఫ్టులతో పంపుజాబులందుగాని ఉదహరించవలెను. ఆ విధముగ వచ్చు విరాళములను పత్రికలో ప్రకటించి, ఆంధ్రమహాసభవారి క్షామనిధికి జమకట్టబడును. అటులగాక "క్షామనిధి" అనుపేరిటనే మనియార్డరులు పంపుటవలన సదరు మొత్తములను బటువాడా చేసుకొనుటకు చిక్కుగల్గును. విరాళములంపు వారివిషయమును గమనింప ప్రార్థన. (ఆ. సం.)

కిరసనాయిలు ధర తగ్గుట

మదరాసు, ఆగస్టు 3:—

కిరసనాయిలు లీటరుధర తగ్గినందున చిల్లరఅమ్మకం ధరకూడా తగ్గినది. సీసా 0-8-0 చొప్పున గాలను 1-1-0 చొప్పున విక్రయించబడునని అధికారులు ప్రకటించుచున్నారు.

వేలం నోటీసు

ఏలూరుతాలూకా ద్వారకా తిరుమల దేవస్థానం తాలూకు సుద్దపేసరు, తంగేడి చెక్క వగయిరా మామిడితోటలోని కాయల ఫలసాయమున్నూ, శ్రీ వెంకటాచలస్వామివారికి యాత్రీకులవలన వచ్చుబడు కొప్పుకత్తిరింపు వెంట్రుకలున్నూ, 1-7-1943 లగాయతు 30-6-1944 ఆఖరు

రాయలసీమ జిల్లాలలో ఆహారసమస్య

కలెక్టరులతో అడ్వైజరు సంభాషణలు

రవాణా సమస్య ఇబ్బందుల వివరణ

రేషనింగు విషయమై సర్ హూడ్ అభిప్రాయాలు

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, ఆగస్టు 2:—

గవర్నరు అడ్వైజరు సర్ హ్యూహూడ్ గారి అధ్యక్షతను రాయలసీమజిల్లాల కలెక్టరుల సమావేశం నిన్నటిదినము బళ్లారిజిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగెను. సమావేశం మధ్యాహ్నం 12 గంటలనుండి సాయంకాలం 5 గంటలవరకు జరిగినది. పత్రికాప్రతినిధులనుగాని మరెవ్వరినిగాని ఈ సమావేశానికి రానివ్వలేదు. రాయలసీమ జిల్లాలలోని ఆహారపరిస్థితులనుగురించి ఈ సమావేశంలో దీర్ఘముగచర్చ జరిగెను.

రవాణాసౌకర్యాలు

సమావేశంముగియగనే మా ప్రతినిధి సర్ హూడ్ గారినిసందర్శించిమాట్లాడిరి. కలెక్టరుల సమావేశంలో ఈజిల్లాలలో ఆహారసమస్యకు సంబంధించిన అన్నివిషయాలనుగురించి సమగ్రముగ చర్చ జరిగెనియు, ఈ జిల్లాలలోని క్షామబాధను తొలగించుటకు బియ్యం దిగుమతిచేయు విషయమున తగు రవాణా సౌకర్యాలు కలుగజేయుటనుగురించికూడ చర్చలు జరిగినవని హూడ్ గారు చెప్పిరి. బళ్లారిజిల్లాకై నిర్ణయింపబడిన కోటా ప్రకారం ఏ నెలకు ఆనెల బియ్యం సప్లయి యగుటలేదనియు జులై నెల కోటా బియ్యం ఇంతవరకు బళ్లారికి చేరలేదనియు హూడ్ గారికి తెలుపబడెను. బియ్యపుకోటా సప్లయి విషయమై ఆలస్యము జరగుచున్నదని పక్కనవున్న జిల్లాకలెక్టరు శ్రీజరుగారు అంగీకరించిరి.

ఇందుకు జవాబుగా సర్ హూడ్ గారిట్లు చెప్పిరి:— రవాణాసౌకర్యాలు లేనందువల్ల సప్లయిలు చేరలేదని చెప్పుట సరికాదు. బహుశ ఇతరజిల్లాలవుండే బియ్యం కొనుగోలు చేసిన స్థానికవర్తకులు సకాలంలో చెల్లింపరలసిన మొత్తమును చెల్లింపనందున ఈఅలస్యం జరిగినది. కొంతకాలంక్రిందుకూడ 40 వేల బియ్యబస్తాలగూర్చి ఇట్లేకంప్లెయింటు తేబడెను. నేను విచారించగ రవాణాసౌకర్యములవిషయమై ఎట్టిఇబ్బంది లేకుండెననియు సరకుపై వర్తకులు చెల్లింపనందున సరకును పంపుటకు వీలులేకపోయెననియు తెలియవచ్చెను. కాని బ్రాడ్‌గేజులోకన్న మీటరు గేజులో రవాణాసౌకర్యములు తక్కువని అంగీకరింపవలసియున్నది.

బెజవాడనుండి బియ్యం సప్లయి

ప్రశ్న:— బెజవాడలో బియ్యంకొని మద్రాసుమీదుగ ఆ సరకును బ్రాడ్‌గేజు రైలుమార్గమున రాయలసీమ జిల్లాలకు సప్లయిచేయరాదా?

హూడ్ గారు:— కలకత్తా మద్రాసులైనులో ఒత్తిడి అధికముగనున్నందున ఈ ఏర్పాటు స్థిరంగ కొనసాగించుట కష్టము. తంజావూరునుండి బియ్యం సప్లయిచేయు విషయమై ప్రభుత్వమువారు ఆలోచించెదరు. కాని తంజావూరు ఈ జిల్లాలకు ఎంతో దూరముగనున్నదను విషయము ఒక ప్రతిబంధకముగ నుండును. కొనుగోలుచేసిన బియ్యమునకు పైకం సకాలంలో చెల్లించిన వర్తకుల పేర్లు రైలుసౌకర్యముల శాఖనుండి కలక్టరులు తెలుసుకొనుచున్నారు.

మంచిబియ్యం సప్లయి

బళ్లారిజిల్లాకు సప్లయిచేయబడుచున్న బియ్యం ఏమాత్రం బాగులేదనియు, ఈ విషయమై బళ్లారి వర్తకసంఘమువారు కూడా ఒకతీర్మానం గావించిరనియు సర్ హూడ్ గారికి తెలుపబడెను. ఈ ఆక్షేపణను జిల్లాకలెక్టరుగారు అంగీకరించలేదు.

ఇందులకు సర్ హూడ్ గారిట్లు జవాబు చెప్పిరి:—

ఇట్టి కంప్లెయింటులు పెక్కుసార్లు ప్రభుత్వమువారికి వచ్చుచున్నవి. కాని విచారణ అనంతరం ఈ కంప్లెయింటులన్నియు నిరాధారమైనవని రుజువైనది. సప్లయి చేయబడుచున్న బియ్యం మంచిరకమునకు చేరినదికాదని వర్తకులు కంప్లెయింటు చేయుటలో అర్థంలేదు. ఇతర జిల్లాలలో ధాన్యం కొనుగోలుచేయు వర్తకుల ఏజంట్లు తమ ధర్మములను సమముగ నిర్వర్తించుటలేదు. బియ్యం ఉత్పత్తి కేంద్రాలలో బియ్యం సరకు మంచిదా కాదా తెలుసుకొనుటకు ప్రభుత్వమువారు కొంత సిబ్బందినికూడ ఏర్పరచి యున్నారు.

ప్రభుత్వమువారే ఎందుకు సరకుకొనకూడదు

ప్రశ్న:— వర్తకులు అసమర్థులని చెప్పి సరకుకొనుటకంటే ప్రభుత్వమువారే సరకులను సప్లయిచేయుట ఉచితముకాదా? ప్రభుత్వమువారు ఇందులకు అంగీకరించినచో కొన్ని బాధలకు లాభంలేకుండ ఆసలు సరకు ధాన్యం విక్రయింప ఒక లక్ష్యములవరకు ప్రభుత్వమువారు ఆజ్ఞాపన ఇచ్చుటకు ఉదారవంతులను వర్తకులు కొందరు సిద్ధముగనున్నారు.

హూడ్ గారు:— ఈ జిల్లాలకు కావలసిన ధాన్యం ప్రభుత్వము వారే కొను విషయమునుగురించి కలెక్టరులసభలో చర్చలు జరిగినవి కాని సకాలంలో సప్లయిలు వచ్చుచున్న ప్రభుత్వంవారే కొనుగోలు చేయవలసిన అవసరముండదు. కొంతమంది వర్తకులు ధాన్యం అధికంగ కొని నిలవ చేయుచున్నారనియు అందువల్ల మద్రాసులో రేషనింగు విధానమును అమలుజరుపవలెనని ఒక మద్రాసు దినపత్రిక జరిపిన ప్రచారం ఫలితంగ ప్రభుత్వంవారు మద్రాసులో 25 లక్షల రూపాయల బియ్యం స్టాకుకొనిరి. కాని బియ్యం వ్యాపారంలో వర్తకులకు ఎట్టి స్థానంలేకుండా కొనగోలు విక్రయాలు ప్రభుత్వమువారే జరుపడం అంత ఉచితమా అను విషయము కూడ ఆలోచించవలెను ప్రభుత్వంవారే ధాన్యంకొనుట ప్రారంభించిన మరొకవిధమున చిక్కులు ఏర్పడును. కర్నూలుజిల్లాలకు సప్లయిలు క్రమముగ అందుచున్నవి. ఈకారణంవల్ల సరకు కొనబాధ్యత ప్రభుత్వమువారు వహింపకూడదు. కర్నూలుజిల్లా కలెక్టరుఅభిప్రాయం తెలుపుచున్నారు.

కర్నూలుజిల్లాను వదలివేసి మద్రాసులో జరిగిన విధమునే బళ్లారిజిల్లా సప్లయిలకు ప్రభుత్వంవారే ధాన్యంకొనుట ఉచితమని హూడ్ గారికి సూచింపబడెను.

రేషనింగు

జిల్లాలలోని ప్రధానపట్టణాలలో రేషనింగు విధానమును అమలు జరుపువిషయమై ప్రశ్నింప హూడ్ గారిట్లుచెప్పిరి:—

రేషనింగువిధానం అమలుజరుపవలెనని ప్రత్యేకంగ ఒక సిబ్బందిని ఏర్పరచవలెను రేషనింగు విధానానికి మద్రాసు మేయరు విముఖులైయున్నారు. రేషనింగువల్ల అందే శేష అసంతృప్తి మరింత అధికమగవచ్చును. దీనివల్ల మధ్యతరగతివారు ధాన్యమును అధికముగకొని నిలవజేయుజాలని స్థితియందున్నారు. కొని పనిచేయదగ్గర ఎంతధాన్యం నిలవయున్నదో తెలిసికొనుట అసాధ్యమగు కార్యము. 20 మణుగులకన్న ఎక్కువగ ఆహారధాన్యాన్ని స్టాకుచేయువారు, కొనువారు, విక్రయించువారు లైసెన్సు పొందవలెనని ఒక ఉత్తరువున్నది ఇట్టి లైసెన్సులు గలవారు అనవసరంగ 20 మణుగులు నిలవయుంచుకోడం ధాన్యం కాదు. సాధారణంగ లైసులు ఒక సంవత్సరానికితమకుటుంబానికి కావలసినధాన్యాన్ని నిలువచేయుదురు. ఇదికూడ ఆక్షేపణీయమే. మూడునెలలకు సరిపోవుదానికన్న ఎక్కువ స్టాకును యుంచుకొనిన వారిపద్దనుండి ఆ స్టాకును ప్రభుత్వమువారు స్వాధీనపరచుకొనుచున్నారని కలెక్టరుగారు చెప్పిరి.

అవసరమైనచో రేషనింగువిధానం అమలుజరుపుటకు జిల్లా కలెక్టరులకు పూర్తి అధికారం ఇవ్వబడినదని హూడ్ గారు చెప్పిరి

రేషనింగు విధానం అమలుజరుపు విషయమై అన్నిలెక్కలు తయారు చేయబడినవనియు రేషను కార్డులకూడ అచ్చు వేయబడినవనియు కలెక్టరుగారు చెప్పిరి.

బందరు చౌకబియ్యపు డిపోలకు ధాన్యం కొనుగోలు

బందరు ఆగస్టు 1:—

బందరులో లోగడ పేదల సౌకర్యార్థము ఏర్పరుచబడిన చౌకబియ్యపు డిపోలకు సరుకును మార్కెటులో హెచ్చుధరలకు కొనుటచే నష్టము భరించాల్సి వచ్చిన సందర్భమున, పట్టెలలోను బజ్జీలోను హెచ్చు ధరలకు అమ్ముటకు స్టాకుచేసిన ధాన్యమును పుట్టి 1కి రూ 100/-ల చొప్పున కొనవలెనని ప్రభుత్వమువారు నిర్ణయించారని, ఆధర చొప్పున మొన్న సాయంకాలము బందరు తహశీల్దారుగారు శ్రీ కాశీ కృష్ణ పుట్టేశ్వరరావుగారు 1300 బస్తాల ధాన్యమును పట్టణములో పుట్టి రూ 100/-లకొకటి చొప్పుయిచ్చి కొనుచేసిరి. ఇత మాసములో ప్రభుత్వమువారి ఆజ్ఞలను సవరించి జిల్లా అధికారులు తయారుచేసిన లెక్కలప్రకారం పట్టెలలో ఎక్కువధరలు అనగా పుట్టి 1కి రూ 150/-లు కొరకు నిల్వచేసిన పైనుల ధాన్యము యీయవత్తు పైవిధముగా ప్రభుత్వమే కొనునని, ధాన్యమునకు ధర తగ్గిస్తారని తెలియుచున్నది.

పేదలకు అన్నదానము

బందరులోనున్న పోరా, గీకి, సిగరెట్టు, బీడీ వర్తకసంఘమువారు ప్రతి అమావాస్యకు పనులుచేసిన పొమ్ముకో నిన్నటి మధ్యాహ్నము రాజబట్టపని పేటలో షుమారు 4000 పేదలకు అన్నదానముచేసిరి. ఈ సంఘము పేదల సౌకర్యార్థము ఏర్పడినది.

(స్వ. వి.)

కర్నూలుకు బియ్యంకోటా

జిల్లాప్రజలకోరికను అడ్వైజరు అంగీకరించెను

కర్నూలు, ఆగస్టు 1:—

కర్నూలుజిల్లాబోర్డు ప్రెసిడెంటుగారగు రావుబహదూరు బి. పి. శేషారెడ్డి, కర్నూలు మున్సిపల్ చైర్మన్ రావుబహదూరు జాటూరు రామయ్యశ్రేష్ఠి, యం. జి. స్వామియల్. యం. యల్. ఏ., మహమ్మద్ ఇస్మాయిల్ గార్లు నిన్నటిదినం బళ్లారికి వచ్చి అచ్చట మదరాసుగవర్నరు సలహాదారుడగు సర్ హెచ్. హూడ్ గారిని కలుసుకొని కర్నూలుజిల్లా పరిస్థితులను తెలియపరచి ఆతనికి ఒక విజ్ఞప్తి సమర్పించిరి.

రాయబారుల విజ్ఞప్తి

తాము సమర్పించిన విజ్ఞప్తిలో జిల్లాపరిస్థితులను వివరించుచు గత రెండు సంవత్సరములుగా వర్షములు లేనందువల్ల జిల్లాలోని తొమ్మిది తాలూకాలలో ఆరు తాలూకాలయందు క్షామమున్నదనియు, ప్రజలకు ముఖ్యముగా కావలసిన ఆహారవస్తువులలో నొకటగు జొన్నల రూపాయికి రెండు సవ్వలవంతున విక్రయింపబడుచున్న దనియు, పీదలు తిండిలేక వస్తుపడుచున్నారని తెలుపుచు జిల్లాకు నెలకు కనీసము 1200 టన్నుల జొన్నలు, సజ్జలు, కొర్రలు కావలసియున్నవని కోరిరి.

కర్నూలుజిల్లాకు ప్రక్కనున్న హైదరాబాదుసంస్థానములో కావలసినంత ధాన్యమున్నదనియు, ఇటీవల 6000 బస్తాలు బయటనిపల్లెకు సరఫరా చేయబడెననియు, కేంద్రప్రభుత్వముద్వారా వైజాగుపట్నము వైపు తరలించుటకు తాము సంసిద్ధులనియు కాని ఈగొప్ప బాధ్యత సరిగా తాము నిర్వహించెదరో లేదో ఆలోచింపవలెనని కోరిరి. ఈ సభలో కొన్ని ఉపయోగకరమైన సూచనలు తమకు తెలియజేసిన, తమ శక్తికంటనలేకుండ ఆ విషయములను గమనించి, సహాయము చేసెదమని నుడివిరి.

అధ్యక్షుని వ్యవసంగం

శ్రీ దాసరి శ్రీమన్నారాయణ చౌదరిగారు ఈసహకార స్టోర్సులో ఈ సంవత్సరములో యేవిధముగా, పనిచేసెనో తెల్పుచు, ప్రతిమాసమునకు ఎక్కువ వర్తకము సాగుచున్నదనియు, ప్రజలకు చాలా ఉపయోగకరముగా నున్నదని నుడివిరి. 'పైర్సుగారి స్టోర్సు'లు సహకారయిద్ధితో నిరంతరము నెలలకొ, ప్రజాసేవ చేయవలెనని కోరిరి. ఈ సహకార సంఘములు 'బియ్యపుధర' లేలిగముగా తగ్గించకలిగినవో వివరించి చెప్పిరి.

(స్వ. వి.)

బెజవాడ వైద్యశాల కమిటి

రిజిష్టరుచేయుటకు నిర్ణయం

బెజవాడ, జూలై 31:—

బెజవాడలో నూతనముగా నిర్మింపబోవు ఆసుపత్రి కమిటివారు బెజవాడ పబ్లిక్ లైబ్రరీ కపూర్ గారి సతీ అధ్యక్షతన యూనియన్ క్లబ్బులో సమావేశమై సదరు కమిటీని కంపెనీస్ ఆక్టుక్రింద రిజిష్టరు చేయించవలెనని తీర్మానించిరి. సంఘ నిబంధనలు అంగీకరించిరి. ఆసుపత్రి నిర్మాణమునకు ఇంతవరకు నందాలనూలుగా లభించినది ఒక లక్ష యిరువదిమూడువేల నాల్గువందల నలుబది ఎనిమిది రూపాయలు. అందు సుమారు డెబ్బదివేల చిల్లరవసూలు అయినవి ఈమొత్తం ఇంపీరియల్ బ్యాంకునందు నిలువచేసిరి. ఇగిగాక కొన్ని కొట్లవారు అరవది పదువేలున్నూ, ఒకరు ముప్పదివేలున్నూ ఇచ్చుటకు మాట యిచ్చిరని కూడా తెలియుచున్నది.

ఈ మీటింగు అయిన తరువాత కమిటివారు ఈ పట్టణములోని డాక్టర్లను సమావేశపరచి ఆసుపత్రి కట్టుటకు సలహాలు సూచనలనడిగా కోరిరి. సుమారు ఇరువదిమంది డాక్టర్లు ఈ సభకు వచ్చిరి. కొందరు మేజరు ఆపరేషన్లకు సౌకర్యము వుండవలెననిరి కొంతమంది స్త్రీలకు వైద్యశాలలు వున్నవి చాలవనియు ఇంకను కావలెననిరి. కొందరు క్షయవ్యాధికి చికిత్సాసౌకర్యములు అవసరమనిరి. కొందరు కంటిరోగములకు చికిత్స కావలెననిరి.

(స్వ. వి.)

తిరుమలతిరుపతిదేవస్థానకమిటి

తిరుపతి, ఆగస్టు 1:—

తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ సమావేశము నిన్నటిదినము, అధ్యక్షులు రావుబహదూర్ శ్రీ వి రఘునాథరెడ్డిగారి అధ్యక్షత్రింద జరిగెను. అందులో దేవస్థాన ద్రవ్యమునుండి 1 లక్ష రూపాయలు డిఫెన్సు నేవింగ్సు సర్టిఫికేట్లు కొనుటకు తీర్మానించిరి. అప్పుడప్పుడు వచ్చు అధిక ద్రవ్యమును కూడ సర్టిఫికేట్లు కొనుటకు వినియోగింప తీర్మానించబడెను.

తిరుమల కొండకు రోడ్డు

తిరుమలకు తిరుపతినుండి వేయబడుచున్న రోడ్డు సెప్టెంబరు నెలలో జరుగు బ్రహ్మ ఉత్సవమునకు తయారగునని తెలియుచున్నది.

(స్వ. వి.)

గుంటూరులో సహకార సంఘాల ప్రతినిధులసభ

దిగుమతి రవాణాసౌకర్యాలకై కలెక్టరుకు విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 1:—

నిన్న సాయంకాలం గుంటూరు హిందూ కళాశాల భవనములో జిల్లాలోని సహకార స్టోర్సు ప్రతినిధుల సమావేశము శ్రీయుత దాసరి శ్రీమన్నారాయణచౌదరి బి. ఏ., బి. ఎల్. గారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీయుత కె. యం. ఉన్నత్తన్ ఐ. సి. యస్ జిల్లాకలెక్టరుగారు సభను ప్రారంభించిరి.

గుంటూరు సహకారసంఘపు డిప్యుటి రిజిష్ట్రారు శ్రీయుత జాగరత్నం దేవర గారు ప్రతినిధులకు స్వాగతమిచ్చిరి. ఇప్పటికి ఈ జిల్లాలో 17 నుండి 57 స్టోర్సులు స్థాపింపబడినవనియు, రెవెన్యూ డిపార్టుమెంటువారి సహాయముతోను, ప్రజల సహకారముతోను ఇంకను విమర్శగ పనిచేయగలమని నుడివిరి. ఈ క్లిష్టపరిస్థితులలో జిల్లా కలెక్టరు గారు తగిన సన్నువులు యితర ప్రదేశములనుండి వచ్చుటకు దిగుమతి రవాణా సౌకర్యములు చేయవలెననియు, కంట్రోలు పదార్థములను సరాయావస్తు సహకారసంఘములకే యివ్వవలెననియు కోరిరి.

కలెక్టరు వాగ్దానం

శ్రీయుత కే. యం. ఉన్నత్తన్ గారు మాట్లాడుచు దిగుమతి రవాణా సౌకర్యములు యేర్పాటు చేయుట తమ చేతిలో లేదనియు, వైశ్యవార్లను తమ విషయములో సంప్రదించవలెనని కోరిరి. 'కంట్రోలు' పదార్థములు యావత్తు తన స్టోర్సు లిచ్చుటకు తాము సంసిద్ధులనియు కాని ఈగొప్ప బాధ్యత సరిగా తాము నిర్వహించెదరో లేదో ఆలోచింపవలెనని కోరిరి. ఈ సభలో కొన్ని ఉపయోగకరమైన సూచనలు తమకు తెలియజేసిన, తమ శక్తికంటనలేకుండ ఆ విషయములను గమనించి, సహాయము చేసెదమని నుడివిరి.

అధ్యక్షుని వ్యవసంగం

శ్రీ దాసరి శ్రీమన్నారాయణ చౌదరిగారు ఈసహకార స్టోర్సులో ఈ సంవత్సరములో యేవిధముగా, పనిచేసెనో తెల్పుచు, ప్రతిమాసమునకు ఎక్కువ వర్తకము సాగుచున్నదనియు, ప్రజలకు చాలా ఉపయోగకరముగా నున్నదని నుడివిరి. 'పైర్సుగారి స్టోర్సు'లు సహకారయిద్ధితో నిరంతరము నెలలకొ, ప్రజాసేవ చేయవలెనని కోరిరి. ఈ సహకార సంఘములు 'బియ్యపుధర' లేలిగముగా తగ్గించకలిగినవో వివరించి చెప్పిరి.

(స్వ. వి.)

బెజవాడ వైద్యశాల కమిటి

రిజిష్టరుచేయుటకు నిర్ణయం

బెజవాడ, జూలై 31:—

బెజవాడలో నూతనముగా నిర్మింపబోవు ఆసుపత్రి కమిటివారు బెజవాడ పబ్లిక్ లైబ్రరీ కపూర్ గారి సతీ అధ్యక్షతన యూనియన్ క్లబ్బులో సమావేశమై సదరు కమిటీని కంపెనీస్ ఆక్టుక్రింద రిజిష్టరు చేయించవలెనని తీర్మానించిరి. సంఘ నిబంధనలు అంగీకరించిరి. ఆసుపత్రి నిర్మాణమునకు ఇంతవరకు నందాలనూలుగా లభించినది ఒక లక్ష యిరువదిమూడువేల నాల్గువందల నలుబది ఎనిమిది రూపాయలు. అందు సుమారు డెబ్బదివేల చిల్లరవసూలు అయినవి ఈమొత్తం ఇంపీరియల్ బ్యాంకునందు నిలువచేసిరి. ఇగిగాక కొన్ని కొట్లవారు అరవది పదువేలున్నూ, ఒకరు ముప్పదివేలున్నూ ఇచ్చుటకు మాట యిచ్చిరని కూడా తెలియుచున్నది.

ఈ మీటింగు అయిన తరువాత కమిటివారు ఈ పట్టణములోని డాక్టర్లను సమావేశపరచి ఆసుపత్రి కట్టుటకు సలహాలు సూచనలడిగా వదిగా కోరిరి. సుమారు ఇరువదిమంది డాక్టర్లు ఈ సభకు వచ్చిరి. కొందరు మేజరు ఆపరేషన్లకు సౌకర్యము వుండవలెననిరి కొంతమంది స్త్రీలకు వైద్యశాలలు వున్నవి చాలవనియు ఇంకను కావలెననిరి. కొందరు క్షయవ్యాధికి చికిత్సాసౌకర్యములు అవసరమనిరి. కొందరు కంటిరోగములకు చికిత్స కావలెననిరి.

(స్వ. వి.)

తిరుమలతిరుపతిదేవస్థానకమిటి

తిరుపతి, ఆగస్టు 1:—

తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ సమావేశము నిన్నటిదినము, అధ్యక్షులు రావుబహదూర్ శ్రీ వి రఘునాథరెడ్డిగారి అధ్యక్షత్రింద జరిగెను. అందులో దేవస్థాన ద్రవ్యమునుండి 1 లక్ష రూపాయలు డిఫెన్సు నేవింగ్సు సర్టిఫికేట్లు కొనుటకు తీర్మానించిరి. అప్పుడప్పుడు వచ్చు అధిక ద్రవ్యమును కూడ సర్టిఫికేట్లు కొనుటకు వినియోగింప తీర్మానించబడెను.

తిరుమల కొండకు రోడ్డు

తిరుమలకు తిరుపతినుండి వేయబడుచున్న రోడ్డు సెప్టెంబరు నెలలో జరుగు బ్రహ్మ ఉత్సవమునకు తయారగునని తెలియుచున్నది.

(స్వ. వి.)

వెనమకూరు అరెస్టులు

తేజవాడ, జూలయి 31:—

ఈ మధ్యను వెనమకూరు గ్రామమునందు ఈమధ్యగంటి వెంకటరత్నమాంబ గారు, ఈమధ్యగంటి శివమూర్తి మొదలు గాగల తొమ్మిదిమందిని వెనమకూరునందు అరెస్టు చేసిరి. దరిమిలా వెంకటరత్నమాంబగారి అరస్టువారంటు లేకుండా చేసినారు గద అరెస్టు క్రమమైనదికాదని ఆమెను వదలిరి. తరువాత వారంటుమీద ఆమెగారిని మళ్లీ అరస్టుచేసిరి. ఇప్పుడు అరస్టుచేసినవారిలో ఈమధ్యగంటి శివమూర్తిగారిని, ఈమధ్యగంటి వెంకటబాలాయణ, పోతి కోటేశ్వరరావు, కాసరనేని సీతారామయ్య, పుప్పల పాటి ప్రసాద్, నడిపాటి రామకృష్ణారావు, భేట్రాజు కృష్ణమూర్తిగార్లను వదిలివేసిరి. నడిపాటి రామకృష్ణారావుగారి మీద ఇదివరకు ఒకకేసు గలదు. అందులో జామీను మీద వున్నారు. సూరపనేని రామకేశవగిరి రావుగారు ఇదివరకు పోలీసుకస్టడీలో నుండి తప్పించుకొని యున్నారు. వారిమీదనగల కేసు కలదు. వీరి ఇద్దరిమీద కేసున్న వీరి తోటపున్న కుర్రకర్రిగారి కేసున్నా వాయిదా వేయబడెను. (స్వ. వి.)

తెనాలి కమ్యూనిస్టులసభలో గలభా

తెనాలి, జూలై 31:—

తెనాలి మునిసిపల్ లైబ్రరీవద్ద నిన్నటి రోజున కమ్యూనిస్టుపార్టీవారు యం. బసవపున్నయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిపిరి. ప్రచారంసందర్భమున ఏర్పడిన భేదాభిప్రాయాల ఫలితంగ సభలో తీవ్ర భిన్నాభిప్రాయాలు ఉద్రేకం అధికమై అల్లరిబయలుదేరెను. జండాకర్రలతో కొట్లాట ప్రారంభమయ్యెను. ఇంతలో పోలీసువారు వచ్చి సభను చెదరగొట్టిరి.

(స్వ. వి.)

నోటీసు

చిత్తూరుజిల్లా కోర్టులో

O. P. No 81/48

మనువుదారు:—A. K. వెంగప్పరెడ్డి, పలమనేరు.

పై నెంబరులో, మనువుదారు, తన యొక్క గతించిన కొ॥ A. C. అజ్జాసాహెబ్ రెడ్డికి చెందగల బాకీలను రాబట్టుకొనుటకు నిమిత్తము Indian Succession Act ను అనుసరించి, దాఖలు చేసిన, పై మనువు 16 8-48 తేదికి వాయిదా వేయబడియున్నదని యిందునూలకముగా తెలియచేయడమైనది.

చిత్తూరు, 2-8-48. } ఇ. వెంగల్ రావు, మనువుదారు అడ్వకేట్.

నోటీసు

ఇందుమూలమున యావన్మందికి తెలియజేయడమేమనగా, కడపతాలూకా 28/1 నెం. తిప్పిరెడ్డిపల్లె గ్రామములో కాపురమందు షేకుయిస్మాల్ సాబు కుమారుడు ఇమాంసాబు అను నేను, మా గ్రామములోగాని, యితర గ్రామస్థులకుగాని, ఏలాటి బాకీలు లేవు. ఎవ్వరికిగాని, ఏలాటి పత్రాలు, చేసర్తులు వగైరాలు వ్రాయించి బాకీ తీసికొనియుండలేదు. నాకు లోకులు బాకీయుండు విషయములో వీరబోయన కొండయ్యపైని నేను మోసుక్ దాఖలుచేసి యుండు సందర్భములో, నేను అస్వస్థతగా వుండుటవలన, నాకు మారుగ, కోర్టువిషయములు తెలిసికొనవచ్చుటకు మాత్రం, నా తమ్ముడైన నాగ్లోవసం చిన్నదస్తగిరిసాబును వ్యవహారము పైపల్ అనువరకు కోర్టుదగ్గరకు పంపుచున్నాను. ఆసందర్భములో కొన్ని పిటిషన్లు వ్రాయించుటకు వకీలు నా యొక్క చేతిసర్తులు తీసికొనిరమ్మని చెప్పినట్లు కొన్ని సర్తులు తీసికొనిపోయి వుండెను. అందులో కొన్నిటిని తనవద్ద వుంచుకొన్నట్లు తర్వాత తెలియుచున్నది. ప్రస్తుతము నాతమ్ముడైన నాగ్లోవసం చిన్నదస్తగిరిసాబు యిన్సాల్‌వెంటు యెత్తి ఏలాటి ఆస్తిపాస్తిలేనివాడై యున్నాడు. నాతమ్ముడైన మూడోవసం పెద్దదస్తగిరిసాబు గతించినందున అతని కుమారుడైన 10 సంవత్సరముల మైనరుపిల్లవాడు వుసేన్ సాయిను నేను గార్డియన్‌గా వున్నాను. మా యిరువురి ఆస్తిలో కొంత అపహరింపదలచినట్లున్నను, మాపై ఫోర్జరిబాండ్లు తేగలననియు సదరు నాగ్లోవసం చిన్నదస్తగిరిసాబు తెలుపుచున్నాడు. నేను దాఖల్ చేసినట్టి పైకేసులోని నాచేసర్తులు తనవద్దనుండుటవలన నాకు అనుమానాస్పదముగా వున్నది. కాబట్టి నేను లోకులకు ఎవరికైనను బాకీయుండిన యెడల యీ పత్రికమూలమున తెలుపుకోటేను చూచిన మూడునెలలలోగా కోర్టుమూలమున నాకు తెలియవలయునని యిందుమూలమున తెలియజేయుచున్నాను. అట్లు తెలియజేయనియెడల తర్వాత రాబోవు వ్యాజ్యవ్యవహారములకు నేను జవాబుదారిని కాను.

ఇట్లు,

షేకు ఇమాంసాబు,

తిప్పిరెడ్డిపల్లె

బహిష్టు—తీవ్రతనంవల్లనై నా, నెలబంతరబడి గానిలబిపోయినచో 'కుమారి' (రిజిష్టర్డు) స్వారంటీగా, మానిపేయుటకు, యథాప్రకారం ఋతుస్రావమును రేకెత్తించును; సంతానదోషానికికూడా పనిచేస్తుంది. హా. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొంటి వ్యాధులకు ప్రత్యేకమందు రూ 5/-వి.పి. అ. 12. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

స్త్రీలు, చక్కని ఆరోగ్యమున్న వారుగా, స్త్రీ ప్రత్యేకములయిన వారిలకు వ్యాధులకుగురియగుదురు. వారి, వారు గర్భాశయ రోగ నివారిణి అయిన 'శాంతి అశోక'ను సేవించుట చేతనే వారిని కొంగించుకొనగలరు. సారకటము. శ్రమము అయిన ప్రవృత్తి నిర్దుష్టమయిన శరీర కాంతిని. మెరుగెడి చూపులను యిచ్చును. విలువలేని యీ రెండు సంవత్సరాలు తిరిగి పొందుబడును. పరీక్షించుకొనుటకు 'శాంతి అశోక'ను మీరు సహాయపడగలరు.
శాంతి అశోక
అత్యుత్తమ గర్భాశయరోగ నివారిణి
శాంతి కుటీరం
కణుకు, పశ్చిమ గోదావరి జిల్లా
వారి విజయాలు—శ్రీ కృష్ణా ఫార్మసీ స్టోర్సు, ఏలూరు

వసంత కుసుమాకరము
మధుమేహము, రాచపురుగులు, జీర్ణరుగ్మతలు, శుక్లనష్టము, నరముల బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.
1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

సంతానము తప్పక కలుగును
మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరనగా ఏడు రాత్రులు భుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన విక్షు పెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.
వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

రూ. 1,000 లు పందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యయూలంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ శాంతి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించ గలుగుతారు. వేయేల ఈ ఉంగరం మీకు అంగరక్షు. చెల రు 1-15-0 లు పోస్టేజీ వేరు. గుణంలేదని ఋజువు చేస్తే వెల వాపసు. 2(2-80)

SHRI RATNAGIRI SWAMI,
P.B. No.282, (A.P.M.) LAHORE.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవో 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘ వ్యాధులకు వెంట్టి మొదట చికిత్స కనిపెట్టి, జీవకు వేలరోగులను ఆరోగ్యవంతులగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) గోపాలపురము, (వయా) తణుకు, తూ॥గో॥

వ్యాపార మర్మాలు

ఈ దిగువ వ్యాపార మర్మాలను తెలుసుకొని ధనాన్ని ఆర్జించుకొనండి. ఈ మర్మాలన్ని ఒక పారిశ్రామిక శాస్త్రజ్ఞునిచే (ఎం. ఎస్‌సి.) పరిశీలింపబడి ఆమోదింపబడినవి. సులభము, చవక, ఎక్కువలాభాలు గడించుకొనవచ్చును.

కార్బన్ సాల్యూషను:—బిరడా వేయబడిన సీసాను సాల్యూషనులో ముంచి ఆ పెట్టుడు. సీసాపైన అందముగా పూర్తి దేర్పడి, మూసుకొనును. మందును తయారు చేయు ప్రతి ఒక్కరికి అవసరము.

2. దోమనూనె:—కొలది రుక్కలు దోమలను పోగొట్టును.

3. మూషిక సంహారి:—ఎలుకలను చంపుమందులో కెల్ల ప్రశస్తమైనది.

4. కుట్టు యంత్రము:—నూనె ఒక్క బిందువు. ప్యాకుచేసి అమ్మవచ్చును.

5. వార్తాపత్రికలు, మేగజైనులలో చిత్రాలు, వ్యంగ్యచిత్రాలు, యింకొక కాతేయుమీదకు, పూరికే రుద్ది నూర్చవచ్చును.

6. ఫ్లిక్కిరంటి స్పే:—అన్నిరకాల ఈగలను, దోమలను, అపాయకరమైన చీమలను చంపివేయును. ప్రశస్తమైన క్రిమి సంహారిణి. ప్రతిదానికి చేయు విధానము మొదలైన పూర్తి వివరాలకు, ఫార్ములాకు రు. 0-12-0 డబ్బు ముందుగా పంపిన పోస్టేజి ఉచితము. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను. M(2-82)

COMMERCIAL SYNDICATE,
No. 8, Chowk Mati, Lahore.



కాశ్మీర్

దద్దులఅమోఘనివారిణి

మద్రాసు హైకోర్టు:

19 వ ఆర్డినెన్సు శాస్త్రీయమా?

పియూలీ కేసు

హెబియస్ కార్పస్ విచారణ

మదరాసు, ఆగస్టు 2:—

పియూలీరైత్వే కేసులో స్పెషల్‌కోర్టు ఆర్డినెన్సుక్రింద శిక్షించబడిన రెండవ ముద్దాయి ఆర్. సుబ్బరాయిన్ తరఫున క్రిమినల్ ప్రొసీజరుకోడ్డుక్రింద వచ్చిన హెబియస్ కార్పస్ దరఖాస్తును నేడు మదరాసు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి లీచ్, న్యా॥ కింగ్, న్యా॥ లక్ష్మణరావు గార్లు విచారణకు తీసుకొనిరి. ఫెడరల్‌కోర్టువారి తీర్పు అనంతరం గవర్నరు జనరల్ నిబంధనలు క్రమముచేయుచూ జారీచేసిన 19వ ఆర్డినెన్సు క్రమమునుశాస్త్రీయతనుగూర్చి సదరు దరఖాస్తు ప్రశ్నించియున్నది.

పిటిషనరు తరఫున వాదం

శ్రీ టి. ఆర్. వెంకట్రామ శాస్త్రిగారు దరఖాస్తుదారుతరఫున ఇటుల జెలిపిరి. పియూలీకేసులో ముద్దాయిలు 8 సరం. తంజావూరు జిల్లా పియూలీ స్టేషనుదగ్గరి నున్న ఉప్పనూరు రైల్వేవంతెనను పేల్చివేయుటకు ప్రయత్నించిరని అభియోగము. ఈ కేసు నాగపట్నం సబ్ డివిజనల్ మేజస్ట్రేటు ఫయిలునుంచి రాష్ట్రప్రభుత్వము వారి ఉత్తర్వులపై వెంకట్పట్టుజిల్లా సెషన్సు జడ్జి ఫయిలుకు బదిలీ చేయబడెను. అట్టి అధికారము రాష్ట్రప్రభుత్వమునకు లేదనియు, అని న్యాయము గాదనియు, అంతటితో విచారణ నాపివేయవలెననియు హైకోర్టులో తమ సమక్షము సెలవలకు పూర్వము దరఖాస్తుపెట్టి యుటిమి. కేసువిచారణ ముగియవచ్చిన తరువాత కోర్టువారు జోక్యము చేసుకొనుట కిచ్ఛగించక ఇవాళటికి కేసును వాయిదావేసియుంచిరి. అనంతరము స్పెషల్ జడ్జి మొదటి ముద్దాయి ఏడేండ్లు, 3 వ ముద్దాయికి 5 ఏండ్లు, 6, 7, 8 ముద్దాయిలకు మూడేండ్లు భా. ర. ని. చట్టము, రైల్వేలచట్టము, ఎక్స్‌ప్లోజివ్‌ల చట్టము క్రింద శిక్ష విధించుచూ మిగిలిన ముద్దాయిలను నిర్దోషులుగ యెంచిరి.

ఆర్డినెన్సు క్రమమా?

1943 సంవత్సరములో గవర్నరు జనరల్ తన ప్రత్యేకాధికారమును పురస్కరించుకొని స్పెషల్‌కోర్టుల నిర్మాణపు ఆర్డినెన్సును తెచ్చెను. తొలుత దాని శాస్త్రీయతనుగూర్చి 1942 ఏప్రిల్‌లో ప్రశ్నవచ్చెను. తరువాత ఫెడరల్ కోర్టువరకు వెళ్లినకేసును మొదట స్పెషల్ మేజస్ట్రేటు విచారించెను. స్పెషల్ మేజస్ట్రేటులకు ఆకేసునువిచారించుటకు అధికారము లేదనియు, హైకోర్టువారికి మధ్యయమును విచారించు అధికారము లేదు తెలుపబడినను వాస్తవముగ హైకోర్టుకు అట్టి అధికారము లేకపోలేదనియు తీర్పు ఇవ్వబడెను. సదరు ఆర్డినెన్సు అక్రమమని కలకత్తా హైకోర్టువారు తెలిపిన దానిని బెంగాల్ ప్రభుత్వము ఫెడరల్‌కోర్టుకు అప్పీలు గావించిరి. దానిపై స్పెషల్ క్రిమినల్ కోర్టు ఆర్డినెన్సు 5, 10, 16 సెక్షనులు గవర్నరు జనరల్ అధికారమును మించినవనారు 1943 జూను 4 వ తేదీ నిర్ణయించిరి జూను 5వ తేదీన ఆర్డినెన్సు క్రిందఇచ్చబడిన శిక్షలను గవర్నరు జనరల్ సక్రమ మొప్పుచు క్రొత్తగా ఆర్డినెన్సును (19 ఆర్డినెన్సు 1943) ప్రచురించెను. అందలి యాడవ సెక్షనును గూర్చియే మనము చర్చించవలెను దాని క్రమమును గూర్చి ఏడుగురాష్ట్రములకు హైకోర్టులందు ప్రశ్నరాచ్చెను. అందు అధిక సంఖ్యాకుల కోర్టులు అది సక్రమమేనని నిర్ణయించెను. ఒక్క కలకత్తా కోర్టువారు మాత్రమే అది అక్రమమని చెప్పిరి.

గవర్నరుజనరల్ అధికారము

ప్రధాన న్యాయమూర్తి:—ఇక ఫెడరల్ కోర్టువారి నిర్ణయమును, భారత ప్రభుత్వ చట్టమును గమనించెదము.

శ్రీ టి. ఆర్. వి. శాస్త్రి:—మామూలు క్రిమినల్ కోర్టు లుండగా స్పెషల్‌కోర్టుల క్రింద విచారణ జరుగుట కూడదని ఫెడరల్ కోర్టువారు నిర్ణయించిరి. భారత ప్రభుత్వ చట్టము 72 వ సెక్షను ననుసరించి గవర్నరు జనరల్‌కు ఆర్డినెన్సు చేయు అధికారమున్నది.

ప్రధాన న్యాయమూర్తి:—శాసనసభల అధికారముతోకూడ.

అడ్వొకేట్ జనరల్:—గవర్నరు జనరల్‌కు ఆ సెక్షను క్రింద కేంద్రశాసన సభాధికారమేగాక రాష్ట్రశాసన సభాధికారము గూడా వున్నది.

శ్రీ టి. ఆర్. వి. శాస్త్రి:—క్రిమినల్ ప్రొసీజరుకోడ్డు అమలునం గుండగా దానిని రద్దుచేయనిచో గవర్నరు జనరల్ స్పెషల్ కోర్టుల నిర్మించు అధికారము భారత ప్రభుత్వచట్టము ఇచ్చుటలేదు. అత్యవసర పరిస్థితి ఏర్పడినదీ లేనిదీ రాష్ట్రప్రభుత్వములచే అధికారమని న్యా॥ సేన్ గారు అభిప్రాయపడియుండిరి.

ప్రధాన న్యాయమూర్తి:—అత్యవసర పరిస్థితి ఏర్పడినదీ లేనిదీ నిర్ణయించవలసిన సర్వాధికారి గవర్నరు జనరలేగదా!

శ్రీ శాస్త్రి:— అంతే. క్రిమినల్ ప్రొసీజరుకోడ్డు సెక్షన్లు 528, 529 అనులనం దున్నంతవరకు స్పెషల్‌కోర్టుల ఆర్డినెన్సు, సక్రమము గాజాలదు. వాటిని గవర్నరుజనరల్ రద్దుచేయుయుండవలసినది. గాని అతడట్లు చెయ్యలేదు. స్పెషల్‌కోర్టుల ఆర్డినెన్సు రద్దుచేసి రాష్ట్రప్రభుత్వముగాని, వారిచే యమింపబడిన ఏ న్యాయాధికారిగాని ఫలానికేసు స్పెషల్ జడ్జి విచారించవలసినదని నిర్ణయించినచో అంతవరకూ క్రిమినల్ ప్రొసీజరుకోడ్డు క్రింద ఉండిన కేసు స్పెషల్ కోర్టుచే విచారించబడవలసినదే ఇంతకన్న ఫలానితరహా కేసులు, ఫలాని జ్యూరిస్‌డిక్షనుని స్పెషల్‌కోర్టులచే విచారించబడవలెనని అతడు నిర్ణయించిన పాడియైయుండెడిది.

ప్రధాన న్యాయమూర్తి:—అత్యవసరపరిస్థితి ఏర్పడినదనీ నిర్ణయించి క్రిమినల్ కోర్టుల నిర్మించగలిగిన వైస్రాయి, ఫలాని కేసు స్పెషల్‌కోర్టు విచారించవలెనని నిర్ణయించి అధికారము లేకుండునా?

శ్రీ శాస్త్రిగారు:—క్రిమినల్ ప్రొసీజరుకోడ్డులో అందుకు సంబంధించిన సెక్షనులు రద్దుచేసిగాని ఆయన అట్లు చెయ్యలేదు. నేను తెలిపినట్లు, కొన్నితరహా కేసులను గాని, ఫలాని జ్యూరిస్‌డిక్షనులోని వని గిరిగీసిగాని నిర్ణయించవలెను గాని మూకుమ్మడిగా ఎప్పుడుగాని, ఏ కేసునుగాని, ఏ ప్రభుత్వ నియమిత అధికారిగాని స్పెషల్ కోర్టులచే విచారించబడవలెననుట సక్రమము గాదు. ఇది భారతచట్టమునకు విరుద్ధము.

ప్రధాన న్యాయమూర్తి:—మీరు తెలుపుచున్నట్లు తీవ్రముగా ఉన్నాయి. అంతటితో కోర్టువారు ఫలహారములకు లేచిరి.

మధ్యాహ్నపు విచారణ

మధ్యాహ్నము కోర్టువారు తిరిగి సమావేశమైనపుడు ఫెడరల్‌కోర్టువారి తీర్పును, కలకత్తా కోర్టువారి తీర్పును వివరముగా శాస్త్రిగారు చదివి వినిపించిరి.

ప్రధాన న్యాయమూర్తి:—కలకత్తా హైకోర్టువారిచ్చిన వ్యాఖ్యను నేను ఆమోదించలేను. ఆర్డినెన్సులోని 3 వ సెక్షను చాలా ప్రస్ఫుటముగనే యున్నది.

శ్రీ శాస్త్రిగారు:—అదివరకు అశాస్త్రీయముగ జరిపిన చర్యలకు శాస్త్రీయ స్వరూపము నిచ్చుటకు గవర్నరు జనరల్ 19 వ ఆర్డినెన్సు తెచ్చెనని న్యా॥ సేన్ గారు అభిప్రాయపడుచున్నారు.

న్యా॥ కింగ్:—అదివరకు స్పెషల్‌కోర్టులందు జరిగిన విచారణ సక్రమముగ క్రిమినల్ ప్రొసీజరుకోడ్డు క్రింద జరిగినట్లే ఎంచుకొనుటలో మధ్యాపూర్వకత్వమున్నట్లని కలకత్తాకోర్టు వారనుటలో అర్థములేదు. ఆర్డినెన్సువల్ల వచ్చినహక్కులు తొలిసియేయున్నవి.

శ్రీ శాస్త్రిగారు:—ఈ కేసులో ముందు ఆర్డినెన్సు క్రిమినల్‌కోర్టులో కేసు పెట్టబడిన తరువాత నాగపట్నం స్పెషల్‌కోర్టుకు తరలింపబడెను. వెంకట్పటుకు కేసు ట్రాన్సఫరుచేయబడినది.

ప్రధాన న్యాయమూర్తి:— మనకు కేసు ట్రాన్సఫర్‌తో పనిలేదు. అదివరకు జరిగిన విచారణ శిక్షు క్రిమినల్ ప్రొసీజరు కోడ్డు క్రింద జరిపినవని గవర్నరుజనరల్‌కు ఆర్డినెన్సు నిచ్చుఅధికారము ఉన్నదా అని మాత్రమే.

శ్రీ శాస్త్రి:—గవర్నరు జనరల్ కలకత్తా ఫలానికేసులు, ఫలానిజ్యూరిస్‌డిక్షనులని మాత్రమే క్రిమినల్ ప్రొసీజరు కోడ్డుక్రింద గాక స్పెషల్‌కోర్టున ఆర్డినెన్సుక్రింద విచారించవచ్చునని తెలుప అధికారంయున్నది.

ప్రధాన న్యాయమూర్తి:— స్పెషల్ కోర్టులవారి విచారణ సక్రమమని చెప్పి హైకోర్టుకు అప్పీలు చేయు అధికారము నిచ్చుట సక్రమమే గదా! ఇందు విపరీత మేమున్నది

కోర్టువారు లేచుసరికి శ్రీ శాస్త్రిగారి తమవాదమును ముగించలేదు.

క్రొత్త అడ్వొకేట్లు

ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ కింగ్, న్యా॥ లక్ష్మణరావుగారల ఎదుట మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ ఈ క్రింద వారలు చేర్పొనబడిరి:— శ్రీయుతులు వి. ఎస్. శ్రీనివాసరావు, మహమ్మద్ ఘటాలియా, ఎ.ఎస్. లక్ష్మణన్, పి. రామచంద్రమూర్తి, పి. ఎస్. సుబ్రహ్మణ్యం, ఆర్. కృష్ణస్వామి, ఖాన్ బహదూర్ హయాత్ ఖాన్, సి. ప్రభాకరన్, జనార్దనరావు, జి. రాఘవాచారి గారలు.

రాయలసీమ నిధికి కొవ్వూరు పంచాయతీబోర్డు విరాళం

కొవ్వూరు, ఆగస్టు 1:—

నిన్న సాయంకాలము కొవ్వూరు పంచాయితీబోర్డువారు శ్రీ తల్లాప్రగడ చలపతిరావు (ప్రెసిడెంటు) గారి అధ్యక్షతను సమావేశమై రాయలసీమ క్షామనివారణ నిధికి వంద రూపాయలు విరాళము ఇచ్చుటకు తీర్మానించిరి. (ఒ. వి)

రాజమహేంద్రవరం మునిసిపలు సంఘసభ

రాజమహేంద్రవరం, ఆగస్టు 1:—

స్థానిక మునిసిపల్ సంఘసభ 31 వ తేదీ సాయంకాలము, వైస్‌ఛైర్మనుగారు, శ్రీ రావుసాహెబు సి. ఏ. రెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగెను. 1942-1943 పరిపాలనా నివేదికను సభవారు ఆమోదించిరి. (స్వ. వి.)

చీరాల చేనేత పారిశ్రామికుల దురవస్థ

నూలు కంట్రోలరుకు రాష్ట్రసంఘపు విజ్ఞప్తి

గడబ్రోలు, ఆగస్టు 1:—

ఈ రాష్ట్రములో చేనేత పారిశ్రామికుల కేర్పడిన నిరుద్యోగమును గమనించి తన్నివారణకు పాయములను ఆలోచించుటకై మద్రాసుకు వచ్చియున్న నూలు కంట్రోలరుగారైన శ్రీ యం. ఆర్. కజ్మీగారికి చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘం వారిలాగ ఒక విజ్ఞప్తిని పంపిరి.

కేంద్రప్రభుత్వమువారు చేనేత పారిశ్రామికుల దుస్థితినిగుర్తించియున్నారనియు, వారిదుస్థితిని తొలగించేదానికి ప్రభుత్వమువారు తమ శక్తికొద్దీ పాటుపడతారనీ శ్రీ కజ్మీగారుచేసిన ప్రకటనకు సంఘమువారు వారి కృతజ్ఞతను వెల్లడించిరి.

ఆంధ్రదేశమున కంతటికి చీరాల పెద్ద చేనేతకేంద్రమనియు, అచ్చట 8000 మగ్గములున్నవనియు, బట్టలు నూలు కంట్రోలు ఆర్డరు ప్రకటింపబడినగానే నూలుధరలలో చాల హెచ్చుతగ్గులు యేర్పడుటవలన వర్తకులు, చేనేత వస్త్రవ్యాపారులు మగ్గాలకు పనియివ్వడం మానివేసిరనియు, పారిశ్రామికులు వేలకొలదిమంది పనిలేక పస్తులు మాడుచున్నారనియు విజ్ఞప్తిలో తెలుపబడెను.

చీరాలకేంద్రములో వున్న మూడు చేనేతసహకార సంఘములున్నూ ప్రభుత్వమువారిచే ఇటీవల స్థాపించబడిన చేనేత కేంద్రమున్నూ, కలిసి ఒక 800 మగ్గములకైనా పని చూపించుటలేదనియూ, యిందుకుకారణాలు (1) కావలసిన నూలు సరఫరాలేకుండుట (2) హెచ్చుమగ్గాలకు పనికల్పించుటకు కావలసిన పెచ్చుసిబ్బంది ఖర్చులను భరించేదానికి చీరాలలోయున్న 8 సహకార సంస్థలకు ప్రత్యేకగ్రాంటు లేమి యివ్వకుండుట యని తెలిపిరి.

ఈ పరిస్థితులే రాష్ట్రములోగల ప్రతి చేనేతకేంద్రములోను కలవనియూ, చేనేత పారిశ్రామికులు యీనాడు చాల యిబ్బందులు పడుచున్నారనియూ, ఉత్తరాదికి పెద్ద చేనేత కేంద్రమైన చీరాలకు విచ్చేసి చేనేతపారిశ్రామికుల దుస్థితిని స్వయముగ విచారించవలసిన దనియు, పారిశ్రామికులు తమ కష్టాలను స్వయముగ నివేదించుకొనుటకు అవకాశము చేకూర్చవలసినదనియు విజ్ఞప్తిలో కోరిరి. (స్వ. వి.)

బందరు పురపాలక సంఘము

కమిషనరు చర్యకు అసమ్మతి

బందరు, ఆగస్టు 1:—

నిన్న సాయంకాలము బందరు మునిసిపల్ కౌన్సిలువారి సాధారణసమావేశము జనాబ్ ఎం. ఎం. తక్కసాహెబు, ఛైర్మెన్‌గారి అధ్యక్షతను జరిగెను.

"21-6-43 వ తేదీన కౌన్సిలువారి గానిచిన తీర్మానం ప్రకారం మునిసిపల్ మజిస్ట్రేటివ్ ఆఫీసరుగారు చర్యతీసుకొనపోవడము, ఆ తీర్మానము, దానికి సంబంధించిన రికార్డును ప్రభుత్వమువకు యింతకాలము వరకు పంపనందున అసమ్మతి దెల్పుటకు ఈ సభ నేటిదినము వాయిదా వేయాలి." అని శ్రీ కె. వి. సుబ్బారావుగారు తెచ్చిన అజ్జరజ్ మెంటు ప్రతిపాదనను కౌన్సిలువారు ఏకగ్రీవముగా ఆమోదించి సభను వాయిదా వేసిరి. (స్వ. వి.)

ఉ. సర్కారుల మునిసిపలు కమిషనర్ల సభ

రాజమహేంద్రవరము, ఆగస్టు 1:—

ఉత్తరసర్కారుల మునిసిపలు కమిషనరులసభ మున్సిపల్ ఆఫీసులో జూలయి 29 30 తేదీలలో జరిగెను. ఈసభను మునిసిపల్ కౌన్సిలు లోకలుబోర్డుల ఇన్‌స్పెక్టరుగారు శ్రీ కె. రామునిమీనన్ గారు ప్రారంభించిరి. ఉత్తరసర్కారుల డిప్యూటీ ఇన్‌స్పెక్టరుగారగు శ్రీ డి. సుబ్బరామశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి.

కమిషనరుల జీతములస్కేలును రిజైన్ చేయు మనియు, ఎంటరెంటెయిన్‌మెంటు పన్ను ఆట్టను సవరించి అందువలన వచ్చు లాభమును పూర్తిగా పార్కులు మొదలగు వానికి ఉపయోగించుటకు అవకాశమియ్యవలెననియు, ఎలిమెంటరీ ఎడ్యుకేషనుపన్ను విధించి, అందువలన సర్‌ప్లసు మిసలు మున్సిపాలిటీలు జనరలు ఫండ్సునుండి ఎలిమెంటరీ ఎడ్యుకేషనుఫండుకు కంట్రిబ్యూషన్ యివ్వనక్కరలేదనియు సభవారు తీర్మానములు గావించిరి.

రామకృష్ణాపమితి కార్యదర్శి శ్రీ వుప్పూరి రామకృష్ణారావుగారు సర్కారు మునిసిపల్ కమిషనరులకు 30 వ తేదీ సమితి ఆవరణలో, మునిసిపల్ కౌన్సిలుగారికు 31 వ తేదిని న్యాయము హాలులోనా అల్పాహారవిందు నొసంగిరి. (స్వ. వి)

కీ॥ శే॥ పిన్నంరాజు మార్రాజుగారు

భీమవరం, జూలై 31:—

చిరకాలము భీమవరంతాలూకాలో హిందీప్రచారకు గా ఉంటూవుండి, భీమవరం "హిందీ ప్రేమమండలి"ని స్థాపించిన శ్రీ పిన్నంరాజు మార్రాజుగారు మొన్నటి దినం నుండెజబ్బువలన మరణించిరి. (స్వ.వి.)

నిరాహారదీక్షను పూనవద్దు

అచార్య ధన్సాలేగారికి ఆనెగారు సలహా

వార్ధా, ఆగస్టు 2:—

ఎం. ఎస్. ఆనెగారు గతవారంలో చినూరు వచ్చారు. ఆచార్య ధన్సాలేగారు చినూరులో యేర్పరచిన చరకా సెంటరును ఆనెగారు చూశారు. గాంధీజీని వదలివేసే వరకున్ను నిరాహారదీక్షను పూనవద్దని తాను చినూరునుంచి బయలుదేరేటప్పుడు ఆచార్య ధన్సాలేగారికి ఆనెగారు సలహా చెప్పారు.

కార్మికులకు పక్వాహారం

యజమానుల కందరికి యిండియా ప్రభుత్వంవారి సూచన

కలకత్తా, ఆగస్టు 1:—

ఫాక్టరీలు మిల్లులమొదలైన అన్ని సంస్థల యజమానులున్ను తమ వద్ద పనిచేస్తున్న కార్మికుల కందరికిన్ని అన్నం రెస్టైలు మొదలైన పక్వాహారములను అనగా వండబడిన పదార్థములనే యిస్తూవుండవలెను. అని రాష్ట్రీయ ప్రభుత్వముల ద్వారా యజమానుల కందరికిన్ని యిండియా కార్తతనవారొకసూచన చేసినట్లు తెలిసింది. అత్యవసర పరిస్థితులు యేర్పడినప్పుడు ప్రజలకు పక్వాహారములను సప్లయిచేసే స్థానాలు (కాంటీనులు) చాలా బాగా పనికివస్తాయి దేశంలో ఆహారపదార్థాలు లభించడంలో కష్టాలు క్రమక్రమంగా చాలా అధికమవుతున్నాయే గాని తగ్గలేదు గనక యజమాను లందరున్ను పక్వాహారములను సప్లయిచేసే స్థానాలను యేర్పరచడములలోనే లాభమునుగురించి శ్రద్ధగా ఆలోచించవలెను. 1. తమ కుటుంబాలతోకూడ వుండకుండా వంటరిగా వున్నట్టి కార్మికులకు యజమానులు చవకధరకు పక్వాహారమును సప్లయిచేస్తే కార్మికులకు చాలాసౌకర్యంగా వుంటుంది లేకపోతే కార్మికులు భోజనం హోటేల్సు కాఫీహౌసు టెస్టు మొదలైన వాటిలో అన్నం మొదలైనవాటిని తినవలసివస్తుంది. ఈ హోటేల్సులో రేట్లు చాలా హెచ్చుగానే వుంటాయి (2) వందలకొద్దీ ప్రజలకోసం వంటచేయించి వారికి పక్వాహారాలను సమకూర్చేయడల న్యయంకూడా చాలా తక్కువ అవుతుంది. ఆ పదార్థాలవలనవంకల్ల అధికమైన పుష్టికూడా కలుగుతుంది. (3) ప్రతిమిల్లులను పాకశాలనభోజనశాలలనుయేర్పరిచి యీరీతిగా చేసేయడల వానిలోపనిచేస్తున్న కార్మికుల కందరికిన్ని తమిల్లుమీదను దాని యజమానుల మీద నభిమానం కూడా మిక్కిలి అధికమవుతుంది. ఇది మానసికంగా కలిగే గొప్పమార్పు (b) అత్యవసర పరిస్థితులు కలిగినప్పుడు యీ భోజనశాలలు (కాంటీనులు) తప్పకుండా వుండవలసిందే అని ఇండియా దొరతనంవారు యజమానుల కందరికిన్ని సలహా యిచ్చారని తెలిసింది. (యు. ప్రె)

యుద్ధ ఋణపత్రాలు

జిల్లాబోర్డు ఉద్యోగులం కొనవలెను

కా. గో. జిల్లాబోర్డు నిర్ణయాలు

భీమవరం, ఆగస్టు 1:—

పశ్చిమగోదావరిజిల్లాబోర్డు వార్కమిటీవారి సమావేశము నిన్నటిరోజున శ్రీ గంధి వెంకటరెడ్డి గారి ఆధిపత్యమున ఈపురములో జరిగినది. జిల్లాకలెక్టరువారు వ్రాసినలేఖన దదివిపిమ్మట కమిటీవారు అయిదులక్షల రూపాయల విలువగల యుద్ధఋణపత్రములను కొనుటకు తీర్మానించిరి. ఆ అయిదు లక్షలు వసూలుచేయుటకుగాను జిల్లా పంచాయితీ ఆఫీసరుగారికి 50 వేల రూపాయలున్ను, హెల్తు ఆఫీసరుగారికి 50 వేల రూపాయలున్ను ఇంజనీరుగారికి లక్షరూపాయలున్ను పంచినారు. మిగిలిన మూడు లక్షలున్ను జిల్లాబోర్డు ఉద్యోగస్తులు అనగా ఉపాధ్యాయులవద్దకు రాలవద్దమండి ఈ క్రింది విధముగా వసూలు చేయుటకు తీర్మానించినారు. నెల 1 కి రు 20/ ల లగాయతు రు 30/-ల వరకు తెచ్చుకొనేవారు రు 10/-లు చొప్పున నెలపత్రమును కొనుటకున్నను 30/- ల గాయతు రు 65/- వరకు సంపాదించువారు రు. 20 రూపాయల కిమ్మటకు రెండుపత్రములు కొనుటకున్నను, 65 రూపాయల లగాయతు 100 రూపాయల వరకు సంపాదించువారు 100 రూపాయల కిమ్మటగల ఒక బాండును కొనుటకున్నను, 100 రూపాయలుపై సంపాదించువారు ఒకబాండున్ను 50 రూపాయల కిమ్మటగల 5 సర్టిఫికెట్లున్ను కొనవలసినదిగానా తీర్మానించినారు. (స్వ. వి.)

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 3:— 1-0 గం.

పవరను 1-కి	(బోకు ధర)	53 8-0
పవరను 1-కి	(చిల్లర ధర)	53-12
పెట్టా బంగారు	(తులం)	74-8
గోల్డు మోహరు తులము 1-కి		74-0
సీమవెండి తులము 100-కి	(రేడి)	109-8
వెండి తులం	1-కి	1-1 9

సైనికులకు ఆహారసరఫరా

ఢిల్లీలో ప్రదర్శనము

న్యూఢిల్లీ, ఆగస్టు 2:—

సైనికులకు యిచ్చుచున్న ఆహారధాన్యములను, వండించిపెట్టుచున్న అన్నమును మాపుటకు భారత సర్వసేనాధిపతి నేడు ఉదయము ఒక ప్రదర్శనము నేర్పాటు చేసెను. ఈ ప్రదర్శనమునకు కేంద్రశాసన సభ్యులాహ్వానింపబడిరి. వండని పదార్థములు, వండిన పదార్థములు, శీఘ్రముగా వండుపద్ధతులు, నడుపబడుచున్న సైనికులకు ఆహారము సరఫరాచేయు పద్ధతులు ప్రదర్శింపబడెను. రాజప్రతినిధి, లిన్‌లిత్గో ప్రభ్వి, వారి కుటుంబమునందలివారు హాజరై ప్రదర్శనమునం దత్యంతశ్రద్ధ గనబరిచిరి.

ఆహ్వానాన్ని ముస్లింలీగు నిరాకరించెను

శాసనసభ్యులకు పంచిన ఈ ఆహ్వానమును అంగీకరింపకుండుటకు నేడు కేంద్ర శాసన సభ యందలి ముస్లిమ్‌లీగుపార్టీవారు నిశ్చయించిరి. ప్రభుత్వమువారు లీగును పరిగణింపకపోవుట వల్లను, సహాయము చేయుటకు తాము గావించిన సూచనలన్నిటిని నిరాకరించియుండుట వల్లను ప్రభుత్వాధికారమునందు ముస్లిమ్‌లీగుకు స్థానములు లేకుండ చేయుటవల్లను తాము ప్రదర్శనమునకు వెళ్లలేదని సభవారభిప్రాయపడిరి. సర్వసేనాధిపతియగు సర్ క్లాడ్ ఆచిన్‌లెక్ గారి యెడల తమకు అత్యంతాదరభావము కలదనియు, ఆహ్వానమును నిరాకరించుట వ్యక్తిపరముగా ఆయనకు సంబంధింపదనియు సభవారు స్పష్టముచేసిరి.

తిరుపతి పాఠకులకు

తిరుపతిలో 1-8-43 నుండి శ్రీ కె. శ్రీనివాసన్ గారి స్థానే శ్రీ యస్. నారాయణస్వామిగారిని వారి స్వంతబాధ్యతపై ఆంధ్రదిన, వార, భారతిపత్రికలను విక్రయించుటకు మా న్యూస్ ఏజంటుగ నియమించడమైనది. మేనేజరు, ఆంధ్రపత్రిక.



తయారుచేసినది:—

ఇండో కమర్షియల్ సిండికేటు,
విజయపురం (ఎస్. ఐ. ఆర్.)

మదరాసు రేడియో

(4-8-1943 బుధవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం: 7-30 గం. స్వాగతం. 7-40 గం. రికార్డులు. 7-50 గం. తమిళమున వార్తలు. 8-0 గం. రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. ఏ. బాలత్రిపురసుందరమ్మ (వీణ) 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. ఏ. బాలత్రిపురసుందరమ్మ (వీణ) 1-30 గం. ఆంగ్లమున వార్తలు 1-40 గం. రికార్డులు. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. ముఖవీణ. 2-10 గం. కే. జి. కుమారస్వామి (గాత్రం) 2-30 గం. హైస్కూళ్లకై ప్రసారం. 3-0 గం. రికార్డులు. 3-30 గం. ముగింపు.

సాయంకాలం: 4-30 గం. స్త్రీలకై ప్రసారం. (ఇంగ్లీషు) 5-0 గం. యూరోపియను సంగీతపు రికార్డులు 5-30 గం. ఏ. పార్థసారథి (నాగస్వరం) 6-15 గం. రికార్డులు. 6-30 గం. ఆంగ్లమున వార్తలు. 6-40 గం. వాణిజ్యవార్తలు. 6-45 గం. రికార్డులు. 7-0 గం. యుద్ధసహాయంగూర్చి తమిళప్రసంగం. 7-10 గం. ఏ. పార్థసారథి (నాగస్వరం) 7-35 గం. తమిళమునవార్తలు. 7-45 గం. అన్నమలైకులకు సంగీతం. 8-0 గం. మీనాక్షి రామకృష్ణన్ (గాత్రం) 8-30 గం. అమెరికావారి అభిప్రాయాలు. 8-45 గం. దక్షయజ్ఞం (తెలుగునాటకం) 9-15 గం. స్థానిక ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యూరోపియను సంగీతం. 10-0 గం. సైనికులకై ప్రసారం. 10-30 గం. ముగింపు.

మదరాసు 2. 48.78; 41-27 మీటర్లు. ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-40 గం. తెలుగులో వార్తలు. 7-50 గం. రికార్డులు. 8-0 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లోవలె. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2 గం. వరకు మదరాసు 1 లో వలె. 2-0 గం. ముఖవీణ. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. నుండి 3-30 గం. వరకు మదరాసు 1 లోవలె. 3-30 గం. ముగింపు.

సాయంత్రం: 4-30 గం. నుండి 6-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-0 గం. గానలహరి. 6-15 గం. మనశ్శాంతి